


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

సోమవారం | 2 మార్చి 2026

## రాజంపేట ఎంపీకి దక్కిన అరుదైన గౌరవం

### - ఇండియా బాలిటిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ అధ్యక్షునిగా మిధున్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఇండియా బాలిటిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా ఎంపిక అయ్యారు. ఈ విషయాన్ని లోకసభలో స్పీకర్ ఓం బిర్లా పార్లమెంట్లో ప్రకటిం చారు. ఇతను మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి తనయుడు ఇతను ఆస్ట్రేలియాలో ఎంబీఏ చేశాడు. రాజకీయ పరంగా తండ్రికి చేయూతనిచ్చేవారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 1లక్ష 76 వేల 62 ఓట్లతో గెలిచారు ఇతనిపై పోటీ చేసిన మాజీ ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారకరామారావు కుమార్తె పురందేశ్వరి ఓటమి పాలయ్యారు 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి 2లక్షల 68 వేల 284 ఓట్లతో భారీ మెజారిటీతో గెలిచారు రెండవసారి ఇతనిపై మిగతా 2లో

## విలేజ్ వసూళ్లు




వెరీ రిచ్ ఆఫీసర్లుగా మారడమే లక్ష్యం

పలకరిస్తే పన్ను కట్టాల్సిందే

### -ఫైలు కదలాలంటే వీరే ఆధారం
### -ఉన్నతాధికారుల పేర్లు చెప్పి వీఆర్వోల వసూళ్లు
### -రోజు రోజు కి అధికమవుతున్న వసూళ్లు

విలేజ్లో వసూళ్లు అంటే ఏదో గ్రామాలలో ప్రజలు ఏదో పండగలకో, పబ్బాలకో, ఏదైనా కార్యక్రమాలకు ప్రజల నుండి చందాలు వసూలు చేస్తున్నా రనుకుంటే పప్పులో కాలేసినట్లే. విలేజ్లో వసూలు అంటే వెరీ రిచ్ ఆఫీసర్లుగా మారేందుకు కొంతమం ది తమ ఉద్యోగాలను అడ్డం పెట్టు కొని రైతుల నుండి, ప్రజల నుండి ప్రతి పనికి ఒక రేటు కట్టి చేస్తున్న వసూళ్లనే విలేజ్ వసూలుగా బాధితులు అభివర్ణిస్తున్నారు. మరి ఈ విలేజ్ వసూళ్ల కర్త కర్మ క్రియ ఎవరు అంటే అదేనండి వెరీ రిచ్ ఆఫీసర్లుగా మారాలనే లక్ష్యంగా కొంతమంది వీఆర్వోలు అడ్డగోలు వసుళ్ళకు బలవుతున్న బాధితులు.

2లో

## కువైట్, గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలి

### -టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్: కువైట్, గల్ఫ్ దేశాలలో బతుకు తెరువు కోసం వెళ్లి అక్కడ నివసిస్తున్న మన తెలుగు సహోదరులు అక్కడి దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి కాబట్టి అప్రమత్తంగా ఉండాలని టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి కోరారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా యి. ముఖ్యంగా మధ్యప్రాచ్య ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కువైట్ మరియు గల్ఫ్ దేశాలలో ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నాను అన్నారు. యుద్ధ వాతావరణం సమిసి పోయిందని సోషల్ మీడియా ఇతరత్రా వచ్చు వార్తలను నమ్మకూడదని అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మలని సూచనలు ఇచ్చారు. అవసరం లేని ప్రయాణాలు కొద్ది రోజులు నిలుపుదల చేయాల న్నారు. భారత రాయబార కార్యాలయం మరియు స్థానిక ప్రభుత్వ సూచన లను తప్పనిసరిగా పాటించడం వల్లమన భద్రత మన చేతుల్లోనే ఉంటుంది ఆయన తెలిపారు. అక్కడ నివసించే మన తెలుగువారుఅందరూ సురక్షితంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూన్నాను ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికే అధిక ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే పూత్తా కృష్ణ చైతన్య రెడ్డి
### - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూత్తా నరసింహారెడ్డి

కమలాపురం మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కమలాపురం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పూత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని దేవరాజుపల్లె నుండి దాదిరెడ్డిపల్లె వరకు నిర్మించబడనున్న సీసీ రోడ్లకు భూమిపూజ కార్యక్రమం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పూత్తా నరసిం హారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలకులు కమలాపురం నియోజకవర్గం అభివృద్ధిని కుంటుపడేయని ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న కమలాపురం నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల ద్వారా మరో అవకాశం వచ్చిందని అందులో ఎన్నికల ప్రచారంలో టిడిపిని గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చామని ఆ మాటకు కట్టుబడి ప్రజలందరూ టిడిపి మిగతా 2లో



## నెల రోజుల్లో ముగియనున్న పంచాయతి పాలకవర్గాల పదవీకాలం

### -సకాలంలో ఎన్నికలు జరిగేనా...?
### -ముందుగానే ఎన్నికల షెడ్యూల్ ఇచ్చిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్
### -నిధులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలు




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రస్తుత సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది. అంటే కేవలం మరో నెలరోజులు మాత్రమే పంచాయతీ పాలకవర్గాలు మనుగడలో ఉంటాయి. ఆ తరువాత పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిర్వహించి కొత్తపాలక వర్గాలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే గ్రామపంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నికలు జరగని పక్షంలో ప్రత్యేకాధికారుల పాలన, లేదంటే పర్సన్ ఇన్చార్జిలను మిగతా 2లో

## ఆయన ప్రారంభించారు.. వీరు పాటించరా?

### -ఆర్టీసీలో తిరుమల బస్సులపై నిర్లక్ష్యమేలా?
### -డ్రైవర్ల కొరతా లేక అనుభవ రాహిత్యమా?
### -తిరుమలకు ప్రతిరోజు బస్సులు డౌటే

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఒకప్పటి జిల్లా కేంద్రం, ప్రస్తుత నియోజకవర్గ కేంద్రంలో రాయచోటి డిపో నుంచి తిరుమలకు 2 సర్వీస్ లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. వాటిని కొద్దిరోజులు పాటు అధికారులు బాగానే తిప్పారు. అయితే ఎక్కడ సమస్య వచ్చిందో తెలియదు కానీ ఇటీవల కాలంలో మిగతా 2లో



## గ్రామాల అభివృద్ధికే అధిక ప్రాధాన్యత

**(మొదటి పేజీ తరువాయి)**ఎమ్మెల్యే అభ్యర్థిగా మమ్మల్ని గెలిపించారన్నారు, వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ప్రతి ఊరుకు తారు రోడ్డు ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు, 20 నెల లు కాలంలో కమలాపురం నియోజకవర్గంలో దాదాపు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు నమ్ముకున్న ప్రజలను వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఎల్లవేళలా మా కుటుంబం పని చేస్తుందని వారు తెలిపారు. మీ అందరి సహకారంతో రాబోవు మూడు సంవత్సరాలలో కమలాపురం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రస్తుతము నాబార్డ్ నిధుల కింద రెండు కోట్ల 17 లక్షల రూపాయలతో దేవరాజు పల్లి నుంచి దాదిరెడ్డిపల్లి వరకు రోడ్డు విస్తరణతో పాటు సిసి రోడ్డు పనులను మొదలుపెడుతున్నా మన్నారు దేవరాజు పల్లి నుంచి దాదిరెడ్డిపల్లి వరకు ఏర్పాటు చేసిన రోడ్డు చాలా రోజుల నుంచి గుంతలమయంతో ప్రయాణికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు ప్రజల సమస్యను తీర్చేందుకు ఈ దారిని రోడ్డు విస్తరణ చేసి ఆధునికరణ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతుం దన్నారు, దాదాపు ఇప్పటివరకు నియోజకవర్గంలో 70 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు అదేవిధంగా 14 కోట్ల రూపాయలతో పల్లె నుంచి పొలాలలోకి వెళ్లేందుకు 54 రోడ్లనిర్మాణం కోసం నిధులను తెప్పిస్తున్నామన్నారు ఇంతవరకు ఏ ప్రభుత్వము చేయలేనటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను కూటం ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. రాబోవు కాలంలో కమలాపూరం నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందినందుకు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అందుకోసం నిధులు తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న ఇప్పుడిప్పుడే ఆర్థిక పరిస్థితి దారిన పడుతుందని అయినా కూడా అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎక్కడ వెనుకడుగు వేయలేదు అన్నారు.ప్రస్తుతము రెండు కిలోమీటర్ల వరకు ఈ రోడ్డు విస్తరణ పనులు సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని ఇంకా ఏ ఊరిలో సిసి రోడ్ అవసరమైన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సిసిరోడ్ నిర్మాణం పనులు చేపడతామన్నారు. కూటమిలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజల సంక్షేమ ముఖ్యంగా ప్రజలే తమ దేవుళ్ళుగా భావిస్తూ ప్రజలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న సిద్ధాంతాన్ని నమ్మి ప్రజలు బాగుకోసం ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు ప్రజలు అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాయకులు నాగిరెడ్డి,వాసుదేవ రెడ్డి,ఖాదర్ బాషా, కంకర సుబ్బారెడ్డి, జంపాల నరసింహారెడ్డి, మల్లేశ్వర రాయల్ గుజ్జుల నారాయణ బొమ్మిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ప్రసాద్ రెడ్డి, ఓబయ్య గండి నారాయణ,మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో ముగియనున్న పంచాయతి పాలకవర్గాల పదవీకాలం

**(మొదటి పేజీ తరువాయి)**నియమించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై ఇప్పటివరకు స్పష్టమైన వైఖరిని బహిర్గతం చేయలేదు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అవసరమైన కసరత్తు చేస్తోంది. సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గత ఏడాది సెప్టెంబర్ లోనే ప్రణాళిక రూపొందించి జనవరి నాటికే ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టేలా సూచనలు ప్రభుత్వానికి లేఖ రాశారు. అయితే ప్రభుత్వం తాబేలు నడకను తలపిస్తూ ఆ ప్రక్రియను నెమ్మదిగా నడిపిస్తోందన్న విమర్శ లున్నాయి. పంచాయితీ ఎన్నికల రిజర్వేషన్ ల ప్రక్రియ కూడా ఇంకా పూర్తి కాలేదు. సర్పంచ్ పదవులకు మండల ప్రాతిపదికన, వార్డు సభ్యుల పదవులకు పంచాయతీల ప్రాతిపదికన ఏ గ్రామ సర్పంచ్ పదవి, ఏ వార్డు పదవి ఎవరికి కేటాయించాలన్నది ఇప్పటికే ఖరారు చేయాల్సి ఉంది. కానీ బీసీ రిజర్వేషన్ ఖరారు చేయాలంటే బిసి డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు మరో నెల రోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులతో పాటు స్థానికంగా పన్నుల ద్వారా వసూలైన సొమ్మును కూడా పూర్తిగా గ్రామ అవసరాలకు వినియోగించుకునే అవకాశం 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు ఉంది. ఆ నిధులు దుర్వినియోగం కాకుండా పర్యవేక్షించే అవకాశం మాత్రమే అధికారులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఏటా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తు లకు నేరుగా నిధులు విడుదల చేస్తుంది. ఇందులో 70 శాతం నిధులను గ్రామపంచాయతీలకే కేటాయించాలనే నిబంధన ఉంది. దీనికి తోడు పంచాయతీలు ఏటా ఇంటి పన్ను, ఇతర పన్నుల రూపంలో వసూలు చేసే నిధులను పాలకవర్గాలు స్థానిక అవసరాల కోసం వినియోగిస్తాయి. కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రస్తుత పాలకవర్గాలు గ్రామాల అవసరాల నిమిత్తం ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబరు లోనే అధికారులకు ఆదేశాలు జారీచేసిన విషయం అందరికీ తెలిసిందే. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి




మొదటి విడతగా అక్టోబర్ లోనే కేంద్రం నిధులు విడుదల చేసింది. రెండో విడత నిధులు ఈ మాసంలో విడుదల అయ్యే అవకాశం ఉంది. అయితే సదరు నిధులను ప్రస్తుత పాలకవర్గాలు ఖర్చు పెట్టుకునేందుకు ప్రభుత్వం ఎన్నో ఆంక్షలు పెట్టింది. ఫలితంగా గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమే అని చెప్పవచ్చు.

## ఆయన ప్రారంభించారు.. వీరు పాటించరా?

**(మొదటి పేజీ తరువాయి)**చాలామంది భక్తులు తిరుమలకు వెళ్లాలంటే నేరుగా వెళ్లే వసతిలేదని, ఎప్పుడు బస్సులు తిరుమలకు నడుపుతారు ఎప్పుడు ఆపేస్తారో తెలియదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాయచోటి నుంచి తిరుపతి తిరుమల వెళ్లేందుకు భక్తులు రద్దీగానే ఉంటారు. అయినా ఆర్టీసీ అధికారులు బస్సులను ఎందుకు డైరెక్ట్ తిరుమల బస్సులు నడపడంలేదు అర్థంకావడంలేదని ప్రయాణికులు చర్చించుకుంటు న్నారు. తిరుమలకు బస్సు సర్వీసు ఉంటుందని చాలామంది ప్రయాణికులు ఉదయం నాలుగుగంటలకే ఆర్టీసీ బస్టాండ్కు చేరుకుంటున్నారు. అయితే అక్కడికి వచ్చిన తర్వాత తిరుమలకు బస్సు లేకపోవడంతో తిరుపతికి వెళ్లే బస్సులలో ప్రయాణించాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు కలెక్షన్ ఉన్నప్పటికీ బస్సులను ఎందుకు తిప్పడం లేదని పలువురు ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను అడిగితే డ్రైవర్లు లేవకపోవడం, ఘాట్ సెక్షన్లో అనుభవం ఉన్న డ్రైవర్ల కొరతతో బస్సులను తిప్పడం లేదని చెబుతున్నట్లు తెలుస్తోంది. రవాణా శాఖ మంత్రి తన నియోజకవర్గంలో నుంచి తిరుమలకు బస్ సర్వీసులు ఉండాలని ఉద్దేశంతో రెండు బస్సు సర్వీసులను తిరుమలకు ఏర్పాటు చేశారు. అయితే సిబ్బంది కొరత తో ఆర్టీసీ అధికారులు వాటిని తిప్పడం లేదు అనే పరిస్థితి ఉండడం, సిబ్బంది ఉన్నప్పుడు మాత్రమే తిప్పేందుకు అనుమతి ఇవ్వడంతో ప్రతిరోజు డైరెక్టర్గా తిరుమల రాయచోటి నుంచి వెళ్లే అవకాశం డౌటే అంటూ పలువురు తెలియజేస్తున్నారు. ఉదయం 5 గంటలకు ఒక సర్వీసు, మధ్యాహ్నం 11 గంటలకు ఒక సర్వీస్ ఉండేది. ఒక సర్వీస్ రాత్రి తిరుమలలోని బస చేసే విధంగా ఏర్పాటు చేశారు. కానీ ఈ రెండు సర్వీసులు ప్రస్తుతం లేకపోవడంతో ప్రయాణికులు తిరుపతికి వెళ్లి అక్కడ నుంచి తిరుమల కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే రాయచోటి నుండి తిరుమలకు డైరెక్ట్ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రాజంపేట ఎంపీకి దక్కిన అరుదైన గౌరవం

**(మొదటి పేజీ తరువాయి)**పోటీ చేసిన టిడిపి అభ్యర్థి మాజీ ఎంపీ దివంగత డీకే ఆదికేశవ నాయుడు సతీమణి డీకే సత్య ప్రభ ఓటమి పాలయ్యారు 2024 లో జరిగిన ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి 76 వేల 71 ఓట్ల తో గెలిచారు ఇతనిపై పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి పీలేరు మాజీ శాసనసభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు వరుసగా మూడు సార్లు ఎంపీగా గెలిచినా యువకుడు మిథున్ రెడ్డి. గత సంవత్సరం అక్టోబర్ లో ఇంగ్లాండ్లో జరిగిన పార్లమెంటరీ సమావేశాలలో మాట్లాడడానికి ఇండియా పార్లమెంటరీ ప్రతినిధిగా వెళ్లారు 2020లో వైసీపీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ గా మిథున్ రెడ్డి ఎంపికయ్యారు ఇదే విధంగా ప్రపంచ దేశాలతో పాటు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆయా పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్లు ఉన్నారు ప్రపంచవ్యాప్తంగా పార్లమెంటరీ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు లోక్సభ స్పీకర్ ఓం బిర్లా మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో మన దేశంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ ఏర్పాటు చేశారు.దేశానికి దేశానికి మధ్య రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య ఉమ్మడి చర్చల ద్వారా విశ్వాసాన్ని మరింత పెంచుటకు ద్వయపాక్షిక సంబంధాలను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుని ఆపరేషన్ సింధూర్ ప్రవేశపెట్టి ప్రధానమంత్రి విజయం సాధించారు. రాజకీయ నేతల గ్రూపులలో రవిశంకర ప్రసాద్ చిదంబరం రాం గోపాల్ యాదవ్ టిర్ బాలు గౌరవ్ గంగోలి అభిషేక్ బెనర్జీ అసదుద్దీన్ ఓవైసీ వైసీపీ తరుపున మిథున్ రెడ్డి నాయకులుగా ఉన్నారు. వీరంద రికీ మిథున్ రెడ్డి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. మొదటి దశలో శ్రీలంక, జింబాబ్వే, జర్మనీ,న్యూజిలాండ్ స్విజర్లాండ్, దక్షిణాఫ్రికా, భూటాన్, ఇజ్రాయిల్, మల్దీవులు, అమెరికా,రష్యా,నేపాల్, యూకే,ఫ్రాన్స్ కు చెందిన సభ్యులతో చర్చలు జరుగుతాయి. మిథున్ రెడ్డి రాజకీయ గ్రూపులకు అధ్యక్షుడు కావడం మన రాష్ట్రానికే గర్వకారణం.

## విలేజ్ వసూళ్లు

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రంలో కొందరు వీఆర్వోల ఆగడాలు రోజురోజుకి శృతిమించుతున్నాయి. అది ఎంతలా అంటే వీఆర్వో అనే పేరును విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ నుండి వెరీ రిచ్ ఆఫీసర్ నుండి వెరీ రీచ్ ఆఫీసర్ గా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రెవిన్యూ సమస్యల కోసం తమ వద్దకు వచ్చే రైతులకు సమస్య వినడం కంటే ముందు దానికి ఇంత ఖర్చవుతుందని ముందుగానే రైతులకు చెప్పడం, ఉన్నతాధికారులతో సంబంధం లేకుండా వారికి కూడా ఇంత ఇవ్వాలని వారి సొమ్మును కూడా వీరే వసూలు చేసుకుని రెవెన్యూ కార్యాలయాలకు ప్రజలు రావాలంటే భయపడేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఏ సర్టిఫికెట్ కావాలన్నా, భూముల వ్యవహారాలలో ముందుకు వెళ్లాలన్న తప్పనిసరిగా విఆర్ఓ లదే మొదటి పాత్ర. వీరు ఏదైనా రాస్తే గాని అది ఫైల్ అయినా సర్టిఫికెట్ అయినా ముందుకు కదలదు. ఇదే అదనుగా, అవకాశం గా తీసుకొని కొందరు వీఆర్వోలు రాజంపేట మండలంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అటు కబ్జాలకు, ఇటు అవకతవకలకు తాము అండగా ఉంటామంటూ ఏకంగా అభయ హస్తమిస్తూ అభయహస్తం ఇచ్చినందుకు ఆ హస్తానికి రావాల్సినంత ముట్ట చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రజలను వేధించుకు తింటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ప్రతి పనికి పైసలే

రాజంపేట మండలంలో కొందరు విఆర్వోల దగ్గరకు పనికి వెళ్లాలంటే జేబు నింపుకొని వెళ్లాల్సిందే అని పలువు రైతుల ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఫైల్ ముందుకు కదలాకంటే వారు పోలీసులైన, ఇతర ప్రభుత్వ ఉద్యోగులైన, నాయకులైన ఎవరైనా సరే వీళ్ళ దగ్గర మాత్రం పైసలిస్తేనే పని ముందుకు వెళుతుంది. విఆర్వోలలో కొందరికి మాత్రమే రెవిన్యూ శాఖలో నిబంధనలు పూర్తిగా తెలిసిన మరికొందరికి మాత్రం కొంచెం కొంచెమే తెలుసు అని, ఆ కొంచెం కొంచెం తెలివి తోనే గ్రామాలలో కేవలం వసూళ్లు చేయడమే ప్రధాన లక్ష్యంగా భూ రికార్డులతో సహా అన్ని అవకతవకలను గ్రామస్థాయిలోనే మార్చివేసి ఉన్నతాధికారులకు కొత్త తలనొప్పులు తీసుకొస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రాజంపేట మండలంలో అలాంటి సంఘటనలు కోకొల్లలు. కొందరైతే భూ సమస్యలపై తమ దగ్గరకు వస్తే అసలు మీకు భూమే లేదని చెబుతూ వారి భూమిని కబ్జా చేసే వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. మరికొందరైతే రికార్డులు బ్రేకింగ్ చేసేందుకు కూడా ఆరోపణలు ఉన్నాయి. వీరు చేసే వసూళ్ల దందాకు ఉన్నతాధికారులకు తలనొప్పులతో పాటు రైతుల వద్ద చెడ్డ పేరు కూడా వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి రాజంపేటని మండలంలో కొందరు వీఆర్వోలు మాత్రం వెరీ రిచ్ ఆఫీసర్లుగా మారాలని లక్ష్యం తప్ప ప్రజలకు జీతాలు తీసుకున్నందుకు పనిచేయాలని ఉద్దేశం మాత్రం లేదనేది కొన్ని సంఘటన ద్వారా స్పష్టంగా అర్థం అవుతుందనీ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### వరుస కథనాలతో బహిర్గతం

రాజంపేట మండలంలో కొందరు వీఆర్వోలు వసూళ్ల దందాలను నేటి దినపత్రిక సూర్య లో వరుస కథనాలతో ప్రచురించేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రాజంపేట పట్టణం, రాజంపేట పట్టణానికి ఆనుకుని ఉన్న రెవిన్యూ గ్రామాలలో పనిచేస్తున్న విఆర్వోలు, భూముల రేట్లు బాగా ఉన్న రెవిన్యూ విలేజ్ లోని విఆర్వోలు రైతుల నుండి, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి, సర్టిఫికెట్ల కోసం వచ్చేవారి నుండి ఇలా ఒకటేమిటి వారి చేసిన ప్రతి దందా అని ఒక్కొక్క రోజు ఒక్కొక్క రెవిన్యూ విలేజ్ లో బాధితుల ఆవేదనను తెలియజెప్పేందుకు వరుస కథనాలు రాబోతున్నాయి. మరి వీఆర్వోల దెబ్బ తో అటు ఉన్నత అధికారులు,ఇటు ప్రజలు పడుతున్న బాధలను ఉన్నతాధికారులు స్పందించి వీఆర్వోలను కట్టడి చేసి తీసుకుంటున్న జీతానికి పని చేయాలని చెబుతారో లేక వెరీ రిచ్ ఆఫీసర్లుగా ఎదగాలనీ ప్రోత్సహిస్తారో వేచి చూడాలి.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ శివారులోని కొత్తపల్లి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు అక్కడికక్కడే మృతిచెందారు. మండలంలోని గోపవరం పంచాయతీ ఉప్పాగుకు చెందిన మృతుడు శివ సెంట్రింగ్‌పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం రాత్రి తనపని ముగించుకుని ఉప్పాగుకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చాగలమర్రి బైపాస్ రోడ్డు చైతన్య స్కూలు వద్ద వెనుక నుండి వచ్చిన కేశవరెడ్డి స్కూల్ వ్యాన్ ఢీకొట్టింది. దీంతో శివ తల పగిలి మృతి చెందారు. మృతునికి భార్యా నలుగురు పిల్లలు



ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పార్టీలకతీతంగా స్వంత నిధులతో నెలవారీ ఫించన్లు

### -వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి






**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో వైస్ ఎంపీపీ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి కొన్ని నెలలుగా పార్టీల, కులమతాలక తీతంగా ఆయన స్వంత నిధులతో నెలవారీగా సహృదయంతో ప్రభుత్వ పింఛన్లు రాని వికలాంగులకు, వృద్ధులకు, పేదలకు అండగా నిలుస్తానంటూ,ప్రస్తుత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు గడుస్తున్నా కొత్తగా, వికలాంగులకు, వృద్ధులకు,60 సంవత్సరాలు పైబడిన వారికి ఇంకా కొత్త పింఛన్లు చేపట్టక పోవడం ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని పేదల బాధలను అర్థం చేసుకొని ప్రతి నెలా 1వ తేది 4వేలు రూపాయల స్వంత నిధులతో ఆయన అనుచరులతో గ్రామ గ్రామాన వారి స్వగృహం నందు అందిస్తున్నారు.ఇది మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని, ప్రభుత్వ ఫించన్లుతో దీటుగా 4వేలు రూపాయల ఇవ్వడాన్ని కొంతమంది విశ్లేషకులు కొనియాడుతున్నారు.రాబోవు రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఫించన్ అందేలా చర్యలు తీసుకుంటామని రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## విజయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలోని విజయ ఉన్నత పాఠశాలలో 2002-03లో చదివిన పూర్వ విద్యార్థులు పోరుమామిళ్లలోని గ్రంథాలయానికి 16 వేల రూపాయల విలువచేసే కలర్ ప్రింటర్ ను ఆదివారం లైబ్రేరియన్ ఆఫ్రిది చేతుల మీదుగా గ్రంథాలయా నికి అందచేశారు. వెంకటసుబ్బయ్య, సీతా హరిప్రసాద్, బాలకృష్ణ తదితరులు గతంలో ఈ లైబ్రరీ పాఠకులుగా ఉండి ప్రస్తుతం సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా, టీచర్లుగా, వ్యాపారస్తులుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. వీరందరూ తమ జీవితంలో పేదరికం అంటే ఏమిటో చవిచూసిన వారే.అందుకే తమలాగే గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా తమవంతుగా ఎంతో కొంతసాయం చేయాలని సంకల్పించి స్నేహితులందరూ కలిసి లైబ్రరీకి ప్రింటర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసింవల్లి, సిపిఎం నాయకులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ టెట్, డీఎస్సీ, ఎస్సై లాంటి వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు లైబ్రరీలోని పుస్తకాలతో పాటు ప్రింటర్ సేవలను కూడా వినియోగించుకుని తమ ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ పాఠకులు పవన్ కుమార్, ఖదీర్‌బాష, అబ్దుల్ హుస్సేన్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూస్తా

### -సమస్యలను పరిష్కరిస్తానని ఆనాడే మాటిచ్చా

### -సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమంలో -కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో రెండవ డివిజన్, వైయస్సార్ కాలనీ ప్రతి గల్లీ లోని ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూశానని, సమస్యలతో సతమతమవుతున్న కాలనీ ప్రజలకు ఆనాడే అభివృద్ధి చేసి చూపిస్తానని మాట ఇచ్చానని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. వైయస్సార్ కాలనీ లో ఆదివారం ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సీసీ రోడ్డు పనులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గల్లీలో నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కాలనీలో అభివృద్ధికి అడుగులు పడ్డాయని, ప్రజలకు వసతుల కల్పనలో ముందుంటామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజల ఇబ్బందులు, సమస్యలు ఇక ఉండబోవని అన్నారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రోడ్డు పనులను నాణ్యతతో ఫలితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీని సందర్శించిన మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులు

### - స్పీకర్ అయ్యన్నపాత్రుడితో సంభాషణ
### - ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభను విద్యా పర్యటనలో భాగంగా ఆదివారం సందర్శించి,రాష్ట్ర బడ్జెట్ సమీక్ష సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అరుదైన అవకాశం పొందారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భన విద్యార్థులకు శాసనసభలో జరిగే ప్రత్యక్ష చర్చలు,ప్రజా సమస్యలపై సభ్యులు వ్యక్తపరిచే అభిప్రాయాలు,ప్రభుత్వ ఆర్థిక విధానాలపై జరిగే విశ్లేషణలు మరియు ప్రజా సంక్షేమ పథకాల అమలుపై తీసుకునే నిర్ణయాల ప్రక్రియలను సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది. బడ్జెట్ సమావేశంలో ఆదాయం-వ్యయం లెక్కలు,అభివృద్ధి కార్యక్రమాల కేటాయింపులు,వివిధ రంగాలకు సంబంధించిన ప్రణాళికలు వంటి అంశాలు ఎలా చర్చించబడతాయో విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారని తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ సి.అయ్యన్న పాత్రుడును విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలుసుకుని పరస్పర సంభాషణ జరిపే అవకాశం పొందారన్నారు.ఆయన శాసన వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత,ప్రజాస్వామ్య విలువలు,ప్రజా ప్రతినిధుల బాధ్యతలు మరియు యువత సమాజ నిర్మాణంలో పోషించాల్సిన కీలక పాత్ర గురించి స్పష్టమైన మరియు ప్రేరణాత్మక సందేశాన్ని అందించి,మంచి నాయకత్వ లక్షణాలు,నైతిక విలువలు మరియు ప్రజాసేవ భావనతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిట్స్ అధ్యాపకులు మరియు విద్యార్థులకు మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ,డీన్-స్కూల్ అఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థి దశ నుండి ధార్మిక విద్య అవసరం



**చిట్వేలి, మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రాథమిక విద్య నుండి ప్రోత్సహించాలని చిన్ననాటి నుంచి ధార్మిక విద్య నేర్పితే దేశ సంస్కృతి సంప్రదాయాలకు వారధిగా నిలుస్తారని ధర్మనిధి సంస్థ సభ్యులు వెంకట శివ, సాయిరాం, ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, సునీల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధార్మిక విద్యపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక శివాలయం నందు సంస్థ సభ్యులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ధార్మిక విద్య లో భాగంగా పిల్లలకు సూర్య నమస్కారాలు ఆటలు, దేశభక్తి గీతాలు అభ్యాసం, చత్రపతి శివాజీ జీవిత చరిత్ర, శ్రీ రామాయణ అధ్యయనము, సదాచారం గురించి పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు. ధర్మం యొక్క గొప్పతనాన్ని దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులలో చైతన్యం కల్పించారు. చిన్ననాటి నుండే సంస్కార జీవితాన్ని అలవాటు చేసుకొని గొప్ప వ్యక్తులుగా సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు పాల్గొని ధార్మికవేత్తలు అవగాహన పొందారు. వలసాని గోపాల్ యాదవ్ విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వెంకట్ శివ, సాయిరాం, ఏబీఎన్ ప్రసాద్, సునీల్, రంగారెడ్డి, చలమారెడ్డి, అర్చకులు సురేంద్ర శర్మ పవన్ శర్మ సమస్త సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ల రామయ్యకి రాజ్యసభ సీటు కేటాయించాలి

### -టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు



**రాజంపేట,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందనీ, ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీల అమలు, తల్లికి వందనం, మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయి. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంలో ముఖ్యమంత్రి గారు చూపిస్తున్న విజన్, అద్భుతమైన పరిపాలన పట్ల రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారనీ,పార్టీ కోసం అలుపెరగని పోరాటం తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, అధికారం లేనప్పుడు కూడా పార్టీ జెండాను భుజాన వేసుకుని, అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు వర్ల రామయ్య కు రాజ్యసభ సీటు కేటాయించాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మందా శ్రీనివాసులు కోరారు. దశాబ్దాలుగా పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చేసిన సేవలు అనన్యసామాన్యమని,ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలోను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోను వర్ల రామయ్య ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారనీ,రాజ్యసభ సీటు ఇవ్వాలని విజ్ఞప్తి పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని, దళిత మరియు బలహీన వర్గాల పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించి, రాబోయే రాజ్యసభ ఎన్నికల్లో ఆయనకు అవకాశం కల్పించాలని మేము కోరుతున్నామన్నారు.వర్ల రామయ్య కి రాజ్యసభ సభ్యత్వం కల్పించడం ద్వారా బలహీన వర్గాలకు పెద్దపీట వేసినట్లు అవుతుందని, పార్టీ కోసం కష్టపడే నాయకులకు సరైన గుర్తింపు లభిస్తుందనీ, పార్లమెంటులో రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా వినిపించే గొంతుక లభిస్తుందనీ, కావున, పార్టీ అధిష్టానం మరియు ముఖ్యమంత్రి ఈ విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

# ఉభయ కవిసార్వభౌముడు 'భూతపురి'




– ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** ఉపకులపతి, యోగి వేమన విశ్వవిద్యాలయంతెలుగు, సంస్కృత భాషల్లో పలు రచనలు చేసి ఉభయ కవిసార్వభౌముడుగా కీర్తింపబడినవారు దావ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. దావ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్టు, అల్లసాని పెద్దన సాహిత్య పీఠం సంయుక్తంగా ఆదివారం ఉదయం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో దావ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ 89వ జయంతి మరియు 24వ స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్రమంలో ముందుగా అతిథులు జ్యోతిప్రకాశనం చేసి, భూతపురి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ దావ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ సాహితీకృషి చాలా గొప్పదని, ఆయన 1953లో కవిగా సాహితీరంగంలో అడుగుపెట్టి 2002 వరకు అంటే దాదాపు అయిదు దశాబ్దాలపాటు తనదైన విలక్షణతతో సాహితీసేవ చేశారన్నారు. ఆయన ప్రాచీన మహాకవుల బాటలో ప్రయాణించి, సంస్కృ తాంధ్రభాషల్లోప్రావీణ్యం సంపాదించి, ప్రబంధశైలి లో ఆంధ్రాభ్యుదయం, శ్రీక ష్ణభారతం వంటి మహా కావ్యాలు రచించారన్నారు. సభాధ్యక్షులు, దావ వై.యస్.ఆర్. ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయంఉపకులపతిఆచార్యబొమ్మిరెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ దావ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ బహువిద్యల నేర్పరి అని, ఆయన కవిగా, అవధానిగా, జ్యోతిష వాస్తు శాస్త్రజ్ఞులుగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో పేరు ప్రతిష్ఠలు సంపాదించు కున్నారన్నారు. పురస్కార ప్రదానం : భూతపురి పురస్కార గ్రహీత, ఆచార్య కె.సర్వోత్తమరావును అతిథులతో కలిసి భూతపురి కుమారులు దావ శివ రామసురేంద్రశర్మ,దావ గోపాలకృష్ణశాస్త్రి రూ. 10,116/- నగదు, జ్ఞాపిక, తలపాగా, శాలువా, సన్మానపత్రంతో ఘనంగా సత్కరించారు. అనంతరం పురస్కార గ్రహీత, ఆచార్య కె.సర్వోత్తమరావు తన స్పందనలో భూతపురి సుబ్రహ్మణ్య శర్మతోను, ఆయన కుమారులతోను తనకు చాలా అనుబంధం ఉందన్నారు. పురస్కార గ్రహీతల విషయమై తనను సంప్రదించేవారని తెలిపారు. తన అనుభవాలను తెలుపుతూ బోధన, పర్యవేక్షణ, పాలన అనే సూత్రాలతో తాను ఉద్యోగం చేశానన్నారు. శిష్యులను అభిమానించి, ప్రోత్సహించానన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు, భూతపురి ఆత్మీయులు పాల్గొన్నారు.



# రూరల్ సీఐగా శాంతి లాల్




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల రూరల్ సీఐగా శాంతి లాల్ బాధ్యతలు చేపట్టారు గతంలో రూరల్ సీఐగా పని చేస్తున్న రమణ లంచంతీసుకుంటూఏసీబీ అధికారులకు పట్టుబడి రిమాండ్లో ఉండటం విధితమే. ఇంతకుముందు ఉన్న సిఐ స్థానంలో కడప విఆర్ లో ఉన్న శాంతి లాల్ బాధ్యతలు చేపట్టారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే లేదన్నారు పులివెందుల రూరల్ పరిధిలోని మండల ల్లోనూ గ్రామాల్లో మట్కా జూదం క్రికెట్ బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ఎటువంటి సంఘటనలు జరిగిన సహించేది లేదన్నారు ఎవరైనా అనుమానాస్పద స్థితిలో గ్రామాల్లో కానీ మండల పరిధిలో గాని సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** వేసవికాలం నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చే లక్ష్యంతో బి.కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరి కొట్టాల గ్రామ నేషనల్ హైవే వద్ద భూమాయపల్లి అమ్మ చరణాలయం నిర్వాహకుడు బి.ఎస్. మల్లారెడ్డి, కుమ్మరి కొట్టాల యువత ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బి.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఉమ్మడి స్వప్న భర్త బాబు రెడ్డి, వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షుడు నాగిరెడ్డి, గ్రామ పెద్దలు గాజులపల్లి రామసుబ్బారెడ్డి, ఈశ్వరయ్య, గంగ దేవర శేఖరయ్య, పొట్లదుత్తి కృష్ణ, నారాయణరెడ్డి శివయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ లేక సాగు దెబ్బ : ఎత్తిపోతల వద్ద రైతుల నిరసన



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని బియాండ్ తాతిరెడ్డి పల్లె ఎత్తిపోతల పథకానికి చెందిన ట్రాన్స్‌ఫార్మర్ నెల కిందట కాలిపోవడంతో ఐదు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా కోమనూతల,ఎగువపల్లి, దిగువపల్లి, లోపట్నూతుల, మురారిచింతల గ్రామాలకు సాగు మరియు త్రాగునీరు సరఫరా అవుతోంది. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి నెల రోజులు గడిచినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పులివెందుల లో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని కలిసి రైతులు తమ సమస్యను వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయక సాగునీరు అందక అరటి తోటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జగన్ మోహన్ రెడ్డి, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీ వై . ఎస్. అవినాష్ రెడ్డికి సూచించినట్లు తెలిసింది. ఆ సూచనల మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి కర్ణాటకలోని బళ్లారి నుండి సొంత నిధులతో ట్రాన్స్‌ఫార్మర్ తెప్పించి ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేయించారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆదివారంఎత్తిపోతల పథకం వద్ద ఐదు గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. రైతుల సమస్యల్లో రాజకీయాలకు తావు లేకుండా అధికారులు తక్షణమే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు చేపట్టేందుకు సిద్ధమని హెచ్చరించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి రెండు నెలలు కావస్తున్నా అధికారులు స్పందించక పోవడం, ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌కు కూడా విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం పట్ల రైతుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# భవిష్యత్తు ఆత్మ నిర్భర్ భారత్ దే

బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి భారత్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రపంచసెమీకండక్టర్ శక్తిగా తీర్చిదిద్దడం లో ఆయన చూపిన చొరవ కోట్లమంది టెక్నాలజీ విద్యార్థులకు, సాఫ్ట్ వేర్ నిపుణులకు అవకాశాలు ఇచ్చేవిధంగా భారత్ దేశం నిలుస్తుందని బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ సుప్రజ తెలిపారు. 1.60 లక్షల కోట్ల పెట్టుబడితో ధోలేరా నుంచి మోరిగాన్ వరకు ఆధునిక సాంకేతిక వేదికలను నిర్మిస్తూ, మోదీ ప్రభుత్వం బలమైన టెక్ ఎకోసిస్టమ్‌ను సృష్టిస్తోంది. భారత్‌ను గ్లోబల్ సెమీకండక్టర్ హబ్‌గా నిలబెట్టే దిశగా ఇది చారిత్రాత్మక అడుగు. ఈ ప్రగతి భారీ ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, సాంకేతిక రంగంలో ఆత్మనిర్భరతను సాధించే మార్గాన్ని వేస్తుందని ఆమె తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులో విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించిన ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆదివారం కలసపాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి బాగా చదివి మంచి మార్కులు సాధించి పుట్టిన ఊరికి తల్లిదండ్రులకి అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని పాఠశాల యాజమాన్యం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమణ,ఆల్ ఇండియా ఎలిమెంటరీ స్కూల్ యూనియన్ సెక్రటరీ రమణారెడ్డి, కలసపాడు ఎస్.టి.యు. ప్రెసిడెంట్ సత్య నారాయణ ఉపాధ్యాయులు సత్యనారాయణ తోట ప్రసాద్, రమణారెడ్డి, గఫర్ మరియు ట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యం, సతీష్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# తిరునాళ్ళలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ మండలం పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం, నక్కవాండ్ల పల్లెలోవెలసిన శ్రీ గంగమ్మతల్లి తిరునాళ్ళ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మరియు గ్రామ పెద్దలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రసాద్ బాబు గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనను శాలువాతో సత్కరించి, భారీ గజమాలతో గౌరవించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రసాద్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఐక్యతకు, కరుణకు నిదర్శనం హోళీ

**సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో హోళీ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించిన గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రంగుల పండుగ హోళీ ఐక్యతకు, కరుణకు ప్రతీక అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో కడపలో నిర్వహించనున్న హోళీ సంబరాల పోస్టర్‌ను రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లె లోని వారి నివాసంలో శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ హోళీ పండుగ ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితంగా మార్చాలని, ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ హోళీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరస్పర ప్రేమాభిమానాలతో ఈ పండుగనుఆనందంగాజరుపుకోవాలనిపిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి ఆంజనేయ నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోనీ కుమార్ నాయక్ ,జిల్లా అధ్యక్షులు రామకృష్ణ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ నాయక్, అప్పు నాయక్, వైఎస్ ఆర్ సిపినాయకులు సూరం వెంకట సుబ్బారెడ్డి, సగినాల శివ శంకర్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ ప్రసన్న శ్రీనివాసుడు..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలోని లక్ష్మిపాలెంలోని దేవస్థానం లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం నాడు ఆలయ అర్చకులు ఉదయం బ్రహ్మోత్సవాల భాగంగామూడవ రోజుశ్రీ దేవి భూదేవి సమేతంగా స్వామివారు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఇద్దరు దేవేరులతో పుర వీధులలోస్వామివారి తిరుచ్చి ఉత్సవ కార్యక్రమాని ఆలయ కమిటీ చైర్మన్ పాలకమండలి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్స వాలను తిలకించేందుకు బద్వేల్ ప్రాంత చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారిని దర్శనం చేసుకొనుట విశేషం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవరోజు ఆదివారము రాత్రి శ్రీవారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమి చ్చారు .ఉదయము శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని వేద పండితులు పూలతో అలంకరించి భక్తుల దర్శనం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు స్వామి వారు ఆలయానికి చేరుకున్న తర్వాత భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు సాయంత్రం ఆలయం ప్రాంగణంలో కళాకారులకే భరత నాట్యం కార్యక్రమాన్ని నిర్వహించారు అమ్మవారి పాటలు దేవతామూర్తుల పాటలతో భరతనాట్యం కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది రాత్రి సింహ వాహనంపై స్వామివారిని అలం కరించి భక్తుల దర్శనం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు భక్తులు కామ సముద్రం అప్పలాచార్యులు వేదాంతచార్యులు కుటుంబం వారు స్వామివారికి ఈ ఉత్సవాన్ని నిర్వహించారు రాష్ట్రనలుమూలల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు ఎటువంటి అసౌకర్యం లేకుండా స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం కల్పించడంతో భక్తులు ఎంతో సంతోషంగా శ్రీవారిని దర్శించుకుని గోవింద నామస్మరణలతో భక్తిని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలయ ధర్మకర్తలు కర్ణమడకల బీనా మెంటా ప్రసన్న కుమార్ నల్లి వీరమ్మ సంపతి వెంకటసుబ్బయ్య ఓబులేసు మజారి లక్ష్మమ్మ శీ చిన్న పీరయ్య నాగయ్య గారి సిద్ధమ్మ మరియు



గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు హనుమంత వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తారని ఈ ఉత్సవాన్ని కనులారా తిలకించిన భక్తులకు మహాభాగ్యం చేకూరుతుందని ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు మొగదలై భరద్వాజు స్వామి వారు భక్తులకు విన్నవించారు

# పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు సీనియర్ల కోసం పాటలు,నృత్యాలు మరియు చిన్న చిన్న నాటకాలు, ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం, పరీక్ష విధానం, మెళకువలపై ప్రిన్సిపల్ కవిత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూవిద్యార్థుల వీడ్కోలు సమావేశ అనేది పాఠశాల, కళాశాల జీవితంలో ఒక చిరస్మరణీయమైన సందర్భం. ఇది విద్యార్థుల కృషినిజ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూభవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలుపుతూ జరుపుకునే వేడుక అని,ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయుల మార్గనిర్దేశం జ్ఞాపకాల పంచుకోవడం మరియు ప్రశంసా పత్రాల అందజేత వంటివి ఉంటాయి.సీనియర్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పబ్లిక్ పరీక్షలు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవాలని ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ కవిత సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ నాయక్, శశికళ, కళావతి, భారతి, విద్యార్థులు పాలగిరి దీక్షిత్ రెడ్డి, రోహిత్, నంద సునీల్, తరుణ్, గోపిక, మోసిన, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా నిల్వ కేంద్రాలపై జిల్లా పోలీసుల విస్తృత తనిఖీలు

## – నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన దురదృష్టకర సంఘటనను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, కడప జిల్లా వ్యాప్తంగా బాణాసంచా నిల్వ కేంద్రాలలో జిల్లాలో పోలీసు అధికారులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ స్వయంగా రంగంలోకి దిగి, జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేయా లని ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు జిల్లాలోని డీఎస్పీల పర్యవేక్షణలో అన్ని స్టేషన్ హౌస్ ఆఫీ సర్లు, ఫైర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ ఉన్న బాణాసంచా విక్రయాల గోడౌన్లు , దుకాణాలలో తనిఖీలు నిర్వహిం చారు.ఎక్స్‌ప్లోజివ్ రూల్స్, (పెట్రోలియం అండ్ ఎక్స్ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ ) నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే నిల్వ లైసెన్స్‌లు తనిఖీ చేశారు.గోడౌన్ లలో అనుమతించిన పరిమితికి మించి బాణాసంచా ను నిల్వ చేయవద్దని వారిని హెచ్చరించారు. ఒక వేళ నిబంధనలను ఉల్లంఘించి నిల్వ చేస్తే వాటిని సీజ్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా స్పార్క్-ప్రూఫ్ సిస్టమ్స్, ఎర్తింగ్ సౌకర్యాలను తనిఖీ చేశారు.శిక్షణ పొందిన వ్యక్తులే పని చేస్తున్నారా చైల్డ్ లేబర్ ఉన్నారా సింథటిక్ దుస్తులు ధరించకుండా కాటన్ దుస్తులనే వాడు తున్నారాఅనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు.అగ్నిమాపకపరికరాలలభ్యత,ఎగ్జిట్ పాయి ంట్లు, పొగత్రాగడంపై నిషేధం వంటి భద్రతా ప్రమాణాలను పాటించాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా అనధికారికంగా బాణాసంచా తయారు చేసినా లేదా నిల్వ ఉంచినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పి ఆదేశిం చారు.ప్రజలప్రాణాలతో చెలగాటమాడే ఏ ఒక్కరిని వదిలిపెట్టేప్రసక్తే లేదన్నారు.ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఈ తనిఖీలు నిర్వహించడమైనది. ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా బాణాసంచాను నిల్వ ఉంచితే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ ప్రజలకు సూచించారు.

# శత వసంతాల పురస్కారం

## నూరేళ్లు నిండిన పెద్దాయనకు నిండు మనసుతో సత్కారం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** మానవతా సంస్థ చిట్వేలు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం, నెలవారి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. స్థానిక సాయి వికాస్ వీవీ పాఠశాల నందు నిర్వహించిన ఈ సమావేశంలో 100 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సమ్మెట పాప రాజు కి శతవసంత పురస్కారాన్ని పుర స్కరించుకొని,సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, ఆయన చిత్రపటాన్ని , మానవతామెమొంటోను,సంస్థసభ్యులఆధ్వర్యంలో ఆయనకు బహుకరించారు. స్నేహితులుహితులు ఆయనకు సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు తిరుమల విశ్వనాథం చైర్మన్ సాయిరాం, కార్యదర్శి ముని రావు, గౌరవ సలహాదారులు రంగారెడ్డి, శ్రీనివాసులు, సమ్మెట వీరాంజనేయులు,కావేరి చంద్ర, నరసరామయ్య, శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు రవీంద్ర, ఏబీఎన్ ప్రసాద్, సిహెచ్ఎస్ సభ్యులు గాడి ఇంతియాజ్, చోడవరం మురళి రెడ్డి, తిమ్మసాని పురుషోత్తం, గూడూరు నాగరాజు, రోళ్ళ మోహన్, కంచర్ల సుధీర్ రెడ్డి, కట్ట మోహన్, చంద్రమోహన్ నాయుడు, వెంకటసుబ్బయ్య,సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ‘ పురాణ వాచస్పతి‘ పుత్తా పుల్లారెడ్డి‘

## ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** పురాణేతిహాసాలపై పుత్తా పుల్లారెడ్డి చేసిన కృషి సామాన్యమైంది కాదని, ఆయన్ను పురాణ వాచస్పతిగా అభివర్ణి ంచవచ్చని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకు లపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప ఐఎంఏ హాల్లో నిర్వహింపబడు తున్న పుత్తా పుల్లారెడ్డి సాహితీ సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా ఆదివారం సాయంత్రం ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్య క్షులుగా వ్యవహరించిన యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ పుల్లారెడ్డి గారు ఇప్పటికే పురాణ, ఇతిహాసాలకు సంబంధించిన అనేక నామ సర్వస్వాలను సంతరింప చేశారని,రచయితల సంఘం వారు ఆయన్ను అభినవ వ్యాస బిరుదం తో సత్కరించడం అభినందనీయమన్నారు. ఆయనకు మహాభారతం లో మనకు తెలియని ఎన్నో రహస్యాలు తెలు సునని,అయనపరిశీలించి,పరిశోధించి మహాభారత విజ్ఞాన సర్వస్వం రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. యోగివేమన విశ్వవిద్యా లయం కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ తన సందేశంలో పుల్లారెడ్డి అకుంఠిత దీక్షతో రాసిన జై మినీ భారతం, శృంగార శాకంతల ప్రబంధాలకు వ్యాఖ్యానాలు ఎంతో మంది పరిశోధకులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.అలపర్తి పిచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మహాభారతం పై ఆసక్తి ఉన్నవాళ్లు పుల్లారెడ్డి రచించిన గ్రంథాలను చదివి ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నామని తృప్తి పొందుతారన్నారు. బత్తల మల్లారెడ్డి తన ప్రసంగంలో పుల్లారెడ్డి వంటి మహోన్నత వ్యక్తితో మా కుటుంబం వియ్యమందడం ఎంతో సంతోషమన్నారు.లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ మా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో పుల్లారెడ్డికి సాహిత్య రత్నాకర బిరుదునివ్వడం గర్వకారణమని ప్రకటించారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి రెండు రోజులు పత్ర సమర్పకులు చెప్పిన అంశా లను చర్చించారు. కే శీను సభా సమన్వయం చేయగాడాక్టర్ పుత్తా బాలిరెడ్డి వందన సమర్పణ చేశారు.ఉదయము 10 గంటలకు భూమి రెడ్డి స్వరూపారాణి నిర్వహణలో అధ్యక్షులుగా జింకా సుబ్రహ్మణ్యం, ముఖ్య అతిథిగా వేముల సలీం భాష, విశిష్ట అతిథిగా విచ్చేసిన రెండవ సదస్సులో పుల్లారెడ్డి రాసిన కథా భారతంపై ఆచార్య కొంపెల్ల



సూర్యనారాయణ, శ్రీ మదాంధ్ర మహాభారత నామ సరస్వంపై డాక్టర్ చింతకుంట శివారెడ్డి, మార్కండే పురాణ నామ సరస్వంపై ఆచార్య ఆర్ రాజేశ్వరి, శ్రీమద్రామా యణ నామ సరస్వం పై డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, కవిత్రయ భారత సంక్షేప వచనా నుసరణంపై డాక్టర్ మల్లి పూడి రవిచంద్ర, మహా భారతం- మున్నూరు సూక్తులపై డాక్టర్ తవ్వా వెంకటయ్య పత్ర సమర్పణలు చేశారు. మధ్యా హ్నం 2 గంటలకు డాక్టర్ వెల్లాల వెంక టేశ్వరాచారి నిర్వహణలో అధ్యక్షులుగా గుర్రాల గోపాల్, ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ వీర సుదర్శన్ రెడ్డి, విశిష్ట అతిథిగా సోమ కళానాథరెడ్డి, ఆత్మీయ అతిథిగా రెడ్యం వెంకట సుబ్బారెడ్డి విచ్చేసిన మూడవ సదస్సులో మహాభారతాను శీల నంపై డాక్టర్ పొదిలి నాగరాజు, సంపూర్ణ రామా యణంపై పసుపులేటి శంకర్, సూక్తి సుమహారం పై ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి, కదంబ నీతి శతకం పై డాక్టర్ కొపోలు రెడ్డి శేఖర్ రెడ్డి పత్ర సమర్పణలు చేశారు. కార్యక్రమంలో సాహితీ మిత్రులు, పరిశోధకులు, పుత్తా వారి కుటుంబ సభ్యులు,బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

# కోలాటంలో మొదటి బహుమతి పొందిన బ్రాహ్మణపల్లి విద్యార్థులు



**రాజంపేట, మేజర్‌న్యూస్;** కడప బాలోత్సవంలో భాగంగా ఈరోజు రాజం పేట లో జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కోలాట కార్యక్రమాలలో జూనియర్స్ నుండి ఆదర్శ ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లి విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలవడం జరిగింది. వారికి మెడల్ ,సర్టిఫికెట్ లు బాలోత్సవంకమిటీ పెద్దలనుండిఅందించడంజరిగింది ప్రధానోపాధ్యా యులు శ్రీ దుస్సా. కృష్ణమూర్తి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనడం బహుమతి పొందడం చాలా ఆనందంగా ఉందని దీనికి సహకరించిన ఉపాధ్యాయులు సుబ్బనరసమ్మ వెంకటరమణ రమణ మూర్తి లకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## ఎన్‌టిఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు గంగాధర్



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని ఎన్‌టిఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు గంగాధర్ పేర్కొన్నారు. నగరంలోని అమ్మ ఒడి, స్వచ్ఛంద సేవా సంస్థ లో విద్యనభ్యసిస్తున్న పిల్లలను ఆదివారం గంగా ధర్‌కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు ఉంటే ఎన్‌టిఎఫ్ దృష్టికి తీసుకురావాలని, పిల్లలకు మంచి చదువు తో పాటు వసతి, భోజనము సమకూర్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. అన్ని రంగాలకు ఉన్నతమైన వ్యక్తులను అందించే విద్యకు పిల్లలను తల్లిదండ్రులు లేరని దూరం చేయకూడదని, అవకాశం ఉన్న చోటికి చేరిస్తే, విద్యావంతులుగా ఎదిగి మరెందరికో సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. అటువంటి పిల్లలను తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ప్రధాన కార్యదర్శి ద్రాక్షం చంద్రశేఖర్, కాకి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో మాథ్స్ కీలకము

## అర్బన్ సీఐ సీతారాం రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల అహోబిలాపురం స్కూల్లో సిజిఆర్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ సీఐ సీతారాం రెడ్డి విద్యార్థులకు హితోపదేశం చేశారు.ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను.. పెంపొందించుకోవాలన్నారు , చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా... మంచి అలవాట్లను అల వర్చుకోవాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా.. వ్యాయామం చేయా లని ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటలో ప్రావీణ్యత సాధించాలన్నారు. దీనివల్ల ఆరోగ్యం పెంపొందించడమే కాకుండా... మెదడు చురుగ్గా పనిచేసి పరీక్షల్లో కూడామంచిఉత్తీర్ణతశాతం సాధిస్తారన్నారు. ఎక్కడ రాణించాలన్న... పై స్థాయి చదువులకు, అత్యున్నత పదవులకు.. మ్యాథ్స్ కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ విద్యలో రాణిస్తూ.. అటు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు.ఎవరైనా చెడు వ్యసనాలకు బానిసలైన .. ఏదైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ధైర్యంగా తెలియజేయాలన్నారు.ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తను అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మానవత సేవలు విస్తృతం చేద్దాం

## – మానవత ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవత ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేద్దామని ఆ సంస్థ వేంపల్లె మండల శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలోమాసాంతరసమావేశాన్నిఏర్పాటుచేశారు. గత కొన్ని దశాబ్దాలుగా మానవత ద్వారా అన్నిరకాల సేవలుఅందిస్తున్నామని, వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి మరిన్నిసేవలుఅందించేందుకుకృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మానవత అధ్యక్షుడు డా.యోగీశ్వరబాబు మాట్లాడుతూ సేవగుణం అలవర్చుకొని సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఉత్తమ సమాజనిర్మాణానికిభాగస్వామ్యం కావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డా.రంగయ్య, డా.రాజారాం, రామమునిరెడ్డి, బాలాజీ, సుభాష్, చలపతి, గురుప్రసాద్, గంగయ్య, చైతన్య, తేజేంద్ర, సుబ్బయ్య పాల్గొన్నారు.



# మానవసేవే మాధవసేవ స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశము



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని ఆదివారం ఉదయం 8:30 గంటలకు మానవతా సంస్థసెక్రటరీ ముక్కోటి శేషయ్య అధ్యక్షత న గీతా మందిరము నందు నిర్వహించారు ముఖ్య అతిథులుగా దేవి రెడ్డి సదాశివారెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్, సి రామిరెడ్డి రిటైర్డ్ తహసిల్దార్, ఏ వి గోపాల్ రెడ్డి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, హాజరు కావడం జరిగింది. సమావేశంలో అతిథులు మాట్లాడుతూ మానవతా సేవలు సంస్థ సభ్యులకు తెలియకుండానే పులివెందుల ప్రాంత వాసులకు చక్కగా అందుతున్నాయని, మానవతా సంస్థ సేవలను గూర్చి కరపత్రాల ద్వారా ప్రజలకు అందజేస్తే సభ్యత్వాల సంఖ్య ఇంకా పెరుగుతుందని, సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగుతాయని, అప్పుడు ఇంకా ఎక్కువ సేవలు ప్రజలకు అందజేయవచ్చునని తెలిపారు. సమావేశంలో మానవతా గౌరవ కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ విశ్వనాథరెడ్డి, శ్రీ గంగిరెడ్డి, శ్రీ రామ్ రెడ్డి, దీనిబంధు జనార్ధన్ రెడ్డి మానవతా సేవలను కొనియాడుతూ, క్షీణిస్తున్న మానవతా విలువలను పునరుద్ధరించడానికి మానవతా సంస్థ కృషి చేయాలని సూచనలను సలహాలను అందజేశారు. సమావేశం నకు హాజరైన సభ్యులకు ముక్కోటి శేషయ్య అల్పాహారం అందజేశారు. మానవత ఛైర్మన్ శ్రీదేవి రెడ్డి వెంకట కొండారెడ్డి మాట్లాడుతూ మానవతా ఆత్మీయ సహకార కమిటీ బాధ్యతలను గుర్తు చేస్తూ, మానవతా సభ్యులకు నైతిక సహకారం అందించవలసిందిగా కోరారు. మానవతాకార్యవర్గ సభ్యులు రాఘవరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, జోగేంద్ర నాథ్ రెడ్డి, సిరి భరద్వాజ రెడ్డి, గజ్జల శివారెడ్డి, గజ్జల శివారెడ్డి, శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీపి అంకిరెడ్డి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆవుతైన అరటి సుమారు 15 లక్షల ఆస్తి నష్టం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు లో యలమ వారిపల్లె పొలం పరిధిలో ఉన్న పులివెందుల కు చెందిన రైతు రాజా ఐదు ఎకరాల అరటిని గుత్తకు తీసు కుని సాగు చేస్తున్నాడు.ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కొండకు నిప్పుపెట్టడంతో ఆనిప్పురవ్వలు వచ్చి అరటి తోటలోపంటచేతికివచ్చిన పంట ఒకసారిగా అగ్నికి ఆహుతి కావడం పట్ల రైతు ఆందోళన చెం దుతున్నారు.సుమారు15 లక్షల రూపాయలు నష్టం వచ్చినట్లురైతువాపోతున్నాడు.అరటితోటఅగ్నికి ఆహుతి అవుతూ ఉండడంతో హుటాహుటిన ఫైర్ స్టేషన్ అధికారులకుసమాచారం ఇవ్వడంతో ఫైర్ పోలీసులుసంఘటనస్థలానికి వచ్చిమంటలను అదు పు చేశారు.అప్పటికేఅరటితోటపూర్తిగా దగ్ధమయింది



# నూతన గృహప్రవేశ వేడుకల్లో ప్రసాద్ బాబు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం నారాయణరెడ్డి పల్లి కస్పాలోని గొడ్డిండ్ల జయరామయ్య నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ప్రసాద్ బాబు. టిడిపి నాయకులు జయరామయ్య ఆహ్వానం మేరకు ఆదివారం నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని వారు ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు. పూజలు నిర్వహించివారిచ్చినపంచామృతం తీర్థప్రసాదాలను స్వీకరించారు. గృహప్రవేశ వేడుకలకు హాజరైన బంధువులకు ప్రసాద్ బాబు స్వయంగా భోజనాలు వడ్డించారు. అనంతరం గ్రామస్తులు కార్యకర్తలతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ విజనరి లీడర్ అని కొనియాడారు. చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో పదవులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మహిమల తల్లి పొలిమేర గంగమ్మ తల్లి

## ప్రత్యేక పుష్పాలంకరణతో అమ్మవారు అలంకారం

**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణ శివార్లలోని మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్నటువంటి రాయుడు కాలనీలో వెలిసినటువంటి శ్రీ శ్రీ శ్రీ పొలిమేర గంగమ్మ తల్లి తిరుమల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.శనివారం రాత్రి అమ్మవారిని ప్రత్యేక పుష్పాలంకరణ గావించి భక్తులకు దర్శనం కల్పించారు.రాయచోటి టిడిపి నేతలు మడితాటి శ్రీనివాసరెడ్డితో పాటు రమణారెడ్డి సంజీవరెడ్డి జయరామిరెడ్డి శివారెడ్డిలు తిరుణాల మహోత్సవానికి హాజరయ్యారు. వారికి రాయుడు కాలనీ టిడిపి నాయకులు రంజిత్ రాయల్ ఆధ్వర్యంలో స్థానికులు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రంజిత్ రాయల్ తెలిపారు. ఈ సందర్భంగా మడితాటి శ్రీనివాసులురెడ్డిని శాలు వాలతో సన్మానించి గజమాలతో సత్కరించారు. అనంతరం మడితాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసినసాంస్కృతికకార్యక్రమాలనువారు వీక్షించారు. నెల్లూరు వారిచే ఏర్పాటు చేసిన కోలాటం భక్తులను ఎంతగానో ఆకర్షింప జేసింది. అమ్మవారిని దర్శించుకునేందుకువేలాదిమందిభక్తుల్లో తరలి వచ్చారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరిగింది. ఉద యంస్థానికులు అమ్మవారికిఊరేగింపుగా బోనాలతో వచ్చిఅమ్మ వారికి సమర్పించిముక్కులుతీర్చుకున్నారు. ఈసందర్భంగా రాయుడుకాలనీలో వెలిసినఎటు వంటి గంగమ్మ తిరుణాల మహోత్సవం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించు కోవడం జరుగుతుంది. నిష్ట నియమాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే మంచి జరుగుతుందని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు.



# పేద విద్యార్థులకు వరం.. విద్యాహక్కు చట్టం

## - కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు అవకాశం - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ఒక వరమని, దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేదింటి పిల్లలకు కేటాయించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య, ప్రాథమిక హక్కు అని, కార్పొరేట్ విద్య కేవలం సంపన్నులకే కాదని, పేద విద్యార్థులకు కూడా దక్కాలనే ఆశయంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి ప్రవేశాలకు అవకాశం కల్పించిందన్నారు. అర్హత కలిగిన వారికి ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకు ఉచిత విద్య అభ్యసించవచ్చన్నారు. ఒకసారి ప్రవేశం పొందిన వారు పైతరగతులకు వెళ్తారన్నారు. అలాగే విద్యాహక్కు చట్టం వినియోగించేందుకు అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంతు సుమన్, ఎర్రబోయిన రవి, శివకృష్ణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ ఎత్తిపోతల పథకాలను చిత్తశుద్ధితో పూర్తిచేయాలి

- కడపలో గ్రేటర్ రాయలసీమ వైయస్సార్సిపి నేతల సమావేశం
- హాజరైన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడానికి కూటమి సర్కార్ చిత్తశుద్ధితో పనిచేయాలని వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ఆదివారం వైయస్సార్ కడపలో గ్రేటర్ రాయలసీమ వైయస్సార్ సిపి నేతల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హజరయ్యారు.ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతం నుండి విచ్చేసిన వైయ స్సార్సిపి నేతలను మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం ఎడారి కాకుండా నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించిన సంగతి తెలిసిందేనన్నారు.ఆదివారం కడపలో గ్రేటర్ రాయలసీమపరిధిలోనివైసీపీముఖ్య నాయకులంతా కీలక సమావేశం నిర్వ హించడం జరిగిందని వివ రించారు .రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సాధనే ఏకైక ఎజెండాతో ముందుకెళ్లాలనే ఆలో చనలో వున్నట్టు వెల్లడిం చారు.రాయలసీమను కరవు రక్కసి నుంచి కాపాడాలంటే సాగునీళ్లు అం దించడమే ఏకైక మార్గమని,కృష్ణానీళ్లను తీసుకొచ్చి రాయలసీమ భూముల్ని తడపాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తపనపడ్డారని వెల్లడించారు.తండ్రికి తగ్గ తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉన్నప్పటికీ రాయలసీమతో ప్రతి ఎకరాకు సాగునీళ్లు,అలాగే ప్రతి ఊరికీ తాగునీరు అందించేందుకు ప్రాజెక్టులను నిర్మించేందుకు తీవ్రంగా శ్రమించారని కొనియాడారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం రాయలసీమ సాగు,తాగు నీటి ప్రాజెక్టులుసత్వరంపూర్తిచేయాలని డిమాండ్ చేశా రు.ఈసమావేశంలోవైయస్సార్సిపిమాజీ మంత్రు లు,మాజీఎమ్మెల్యేలు,జిల్లా నాయకులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి రోజాను కలిసిన వైసీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తుల సుబ్బరాయుడు యాదవ్



**ఖాజీపేట మేజర్ న్యూస్ :** రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన, భవిష్యత్తుకార్యాచరణపైకడప నగరం లోని మేడ రఘు నాథరెడ్డి కన్వెన్షన్‌లో ఆదివారం ఉదయం కీలక సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చే సిన మాజీ మంత్రి ఆర్కే రోజాను వైకాపా కడప జిల్లా బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తుల సుబ్బరాయుడు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, రాయలసీమ ప్రాంత ప్రయో జనాల రక్షణకు తీసు కోవాల్సిన చర్యలపై రోజాతో ఆయన చర్చించారు.అనంతరం సుబ్బరా యుడు యాదవ్ మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం ద్వారా సీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలో కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ, విద్యార్థులకు సర్టిఫికెట్‌ల అందజేత



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఆంధ్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సాయి డిగ్రీ కళాశాలలో నాంది ఫౌండేషన్ ద్వారా 300 మంది విద్యార్థులకు ఆరు రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా కళాశాల కరెస్పాండెన్ , ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. ఇలాంటి నాణ్యమైన శిక్షణ అందిస్తున్న నాంది ఫౌండేషన్‌కు ఆయనధన్యవాదాలుతెలిపారు. అలాగే కార్యక్రమం విజయవంతంకావడానికిసహకరించిన నైపుణ్యాభి వృద్ధిసంస్థయాజమా న్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు , మొమెంటోలు ప్రదానం చేయగా వి ంగిలిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల కరెస్పాండెన్ , ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అప్ స్కిలింగ్, రి స్కిలింగ్ చేసుకోవటం ప్రస్తుత పోటీ ప్రపంచంలో చాలా ముఖ్యం అని అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఇలాంటి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు తమ కళాశాలలో నిర్వహించనున్నట్లుతెలిపారు.సర్టిఫికెట్లు అందు కున్నవిద్యార్థులందరికీఅభినందనలు తెలియ జేశారు.ఈకార్యక్రమంలోఏపీఎస్ఎస్‌డీసీ కోఆర్డినే టర్ క్రాంతి నాంది ఫౌండేషన్ ట్రైనర్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎఫ్ఇటిఓ జాతీయ కార్యదర్శిగా రమణారెడ్డి

ఎస్టీయు ఆధ్వర్యంలో అభినందన ఘనసన్మానం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయి ప్రాథమిక ఉపాధ్యాయసంఘం అయిన "ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్ఈటిఓ)" జాతీయకార్యదర్శిగా పి.రమణారెడ్డి నియామకం హర్షణీయమని ఎస్టీయు జిల్లా ఆర్థికకార్యదర్శి సుబ్రమణ్యం పేర్కొన్నారు.ఆదివారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్లలో రీజనల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐఎఫ్ఇటిఓ జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డికి అభినందన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు ఎస్టీయు అనుబంధ జాతీయస్థాయి ఉపాధ్యాయసంఘం ఏఐఎఫ్ఇటిఓ కార్యదర్శిగా నియమించబడడం సంతోషించదగ్గ విషయమ న్నారు.రమణారెడ్డిచాలాకాలం పాటు రాష్ట్రోపాధ్యా య సంఘం (ఎస్టీయు)లో వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వర్తించి,ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. అనంతరం ఏఐఎఫ్ఇటిఓ జాతీయ కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రధానంగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల అనేక సమస్యలపై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన ఎస్టీయు కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, ప్రధానో పాధ్యాయులు డి.పోలిరెడ్డి,జిల్లా కార్య వర్గసభ్యులు శేఖర్ బాబు, గురయ్య,రీజనల్ కోకన్వీనర్ రమణ,ఆఫీస్ ఇంచార్జి శ్రీనివాసులు, మండలశాఖల ప్రధానబాధ్యులు నారాయణ, జయరామిరెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ నాయ కులు, జిల్లాకమిటీ సభ్యులు మండలశాఖల కార్య వర్గసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

– అధ్యక్ష, కార్యదర్శులుగా గుర్రయ్య, శ్రీనువాసులు ఎన్నిక – కమిటీని ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మండల వ్యవసాయ కార్మికసంఘంనూతన కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్య క్షుడు జి.శివకుమార్ ప్రకటించారు.ఆదివారం మైదు కూరులోజరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధ్యక్షులుగాశ్రీనివాసులు, కార్యదర్శిగ గుర్రయ్య, మహిళాకన్వీనర్‌గాభాగ్యలక్ష్మి, కోశాధికారిగా నం సింహులు, ఉపాధ్యక్షులుగా రవి, బాలవేంకటయ్య, నాగయ్య, ప్రవీణ్. సహాయ కార్యదర్శులుగా రాజా, గురయ్య.రాజు,నరసింహులు,సుధాకర్, బాలకృష్ణ, ప్రభాకర్, ప్రసాద్, సంటెయ్య, చంటి, స్వర్ణలత, సుశీలమ్మ,రమణ, నాగరాజు, తిరుపతమ్మ, రవికుమార్, మున్ని చైతన్య,రాజేశ్వరి లను కమిటీ సభ్యులుగా ఎన్ను కున్నట్లు వారుతెలిపారు. రా బోవురోజుల్లోవ్యవసాయాభూములు, ఇంటిస్థలా లు,ఉపాదిసమస్యలపై ఉద్యమిశీచాలని పేదవాడు జానెడు జాగకోసం రెవిన్యూ కార్యలయాల చుట్టూ తిరుగుతువుంటే పలుకు బడి కలిగినవారు యదేచ్ఛగా రికార్డులు తరుమారు చేస్తూ వందల ఎకరాలు ఆక్రమి స్తున్నారని మండలంలో పెద్దఎత్తున అక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలపై పోరాటాలు నిర్వహించాలనివారు పిలుపు నిచ్చారు. సమావేశంలో సంగం నాయకులు రాజశేఖర్, తామస్, భీముడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ విష్ణు షాపింగ్ మాల్ అధినేత మధుసూదన్ రావు తల్లి పత్తి పద్మావతమ్మగుండెపోటుతో ఆదివారం అకస్మాత్తుగా చనిపోవడంతో విషయం తెలు సుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి భౌతికాయాన్ని సందర్శించి న అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారితో పద్మావత మ్మ మరణానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె మరణ వార్త తెలియగానే ఆమె భౌతికాయాన్ని నివాళులు అర్పించేందుకు ఆర్యవైశ్య ప్రముఖులు రాజకీయ నాయకులు వ్యాపార సంస్థల అధినేతలు,ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సాయంత్రం వేళలో ఆమె భౌతికయానికి అంతిమయాత్ర నిర్వహించారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వైఎస్ఆర్సిపి నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం పులివెందులకు చెందిన వెంకట మహేశ్వర్ రెడ్డి కుమారుడు కౌషల్ రెడ్డి, కోడలు శిల్పాలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి తొండూరు మండలం వైఎస్ఆర్సిపి ఇన్ చార్జ్ వైయస్ మధు రెడ్డి తో పాటు రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. అలాగే వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైఎస్ఆర్సిపి నాయకులు మేల్పుల రాము నాగేల్ల సాంబశివారెడ్డి,బైపురెడ్డి,సుధీర్ రెడ్డి పార్నపల్లె కిషోర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## నేషనల్ ఇంగ్లీష్ ప్రతిభా పరీక్షల్లో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకర్ షేక్ సఫ్వానాకు బహుమతి ప్రదానం

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కడప పట్టణంలోని మోంట్ఫోర్ట్ సీబీఎస్ఈ పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని షేక్ సఫ్వానా తిరుపతి పట్టణంలోని కేంద్ర ప్రభుత్వ యూత్ హాస్టల్లో ఆదివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో మొమెంటో, ప్రశంసా పత్రం, నగదు బహుమతి తీసుకున్నట్లు పాఠశాల తెలుగు అధ్యాపకులు సుస్వర శ్రీ ఆముదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి రెండో బహుమతిని విద్యార్థిని పూర్వ మంత్రి పరస వెంకటరత్నం, తిరుపతి లివి సపోర్ట్ ఛారిటబుల్ ట్రస్ట్‌లి అధ్యక్షురాలు శ్రీమతి షేక్ తహసున్నీసా బేగం నుంచి అందుకున్నట్లు సుస్వర శ్రీ చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సఫ్వానా కు చరవాణిలో శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ మన సంస్కృతి ఆధ్వర్యంలో నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షల్లో సఫ్వానా కు రెండో ర్యాంకు వచ్చినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ డి. మస్తానమ్మ, సైకాలజిస్ట్ డాక్టర్ చల్లాలత, కడప రిమ్స్ అనాటమీ ప్రొఫెసర్ షేక్ హుస్సేన్, మన సంస్కృతి ప్రతిభ పరీక్షా నిర్వాహకులు డాక్టర్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# కథా సంకలనం "కథా పున్నమి" పుస్తక ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బిసి చైతన్య సమాఖ్య భవనంలో చైతన్య సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో కథా సంకలనం కథా పున్నమి పుస్తక పరిచయ సభను ఆదివారం నిర్వహించారు. సభకు ప్రసిద్ధ అవధాన కవి నరాల రామారెడ్డి అధ్యక్షతను వహించారు. నరాల రామారెడ్డి ప్రసంగిస్తూ కథా సంకలనాలు రావడం శుభపరిణామం అని వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ కథకుల కథలు ఒకే పుస్తకంలో ఉండడం వలన పాఠకులకు వివిధ ప్రాంతాల సంస్కృతులు తెలుస్తాయని తద్వారా ప్రాంతాల మధ్య సాన్నిహిత్యం ఏర్పడుతుందని ఇలాంటి సంకల నాలు తెస్తున్న ఎన్ కె బాబు అభినందనీయుల న్నారు. ఇంత పెద్ద కథారచయితల కథల మధ్య కాశీవరపు వెంకట సుబ్బయ్య కథ ఉండడం సంతోషంగా ఉందని కాశీవరపు వెంకటసుబ్బయ్య కడప మాండలికంలో కథలు అద్భుతంగా రాస్తారని అన్నారు. ముఖ్య అతిథి బొర్రా రామాంజ నేయులుమాట్లాడుతూ కాశీవరపు వెంకటసుబ్బయ్య సమర్థ వంతమైన కథకుడని ఆయన కథలను హృద్యంగా రాస్తారు అన్నారు. కొత్తపల్లి శీను మాట్లాడుతూ కాశీవరపు వెంకటసుబ్బయ్య కథ "మల్లక్క కయ్య" ను సమీక్షిస్తూ కథ చాల అద్భుతమైన కథని కథలో మల్లక్క అభిమానవతి అనీ మల్లక్క దంపతులు పుల్లారెడ్డి అనే భూస్వామి దగ్గర పొలానికి కాపలా ఉంటారని, మల్లక్క మాట పడకుండా అన్ని చక్క బెట్టేదని,ఒకరోజువరికోత కొయ్యాల్సి వచ్చినప్పుడు మల్లక్క తన చంటి పిల్లలను సముదాయిస్తూ కొంచెం ఆలస్యం అవుతుందని, పుల్లారెడ్డి అసహనంతో మల్లక్కను కులం పేరుతో తిడుతాడని, దానితో మల్లక్క ఆత్మాభిమానం తిని కూలోళ్ళు అందరూ కోస్తున్న దొంపులో కాకుండా ప్రత్యేకంగా ఒక దొంపులో కోతకు దిగుతుందని, నీళ్ళు అన్నం అనుకోకుండ ఎకాఎకిన సాయంత్రం వరకు వరికోస్తుందని, ఊరి జనమంతా బతిమాలినా కయ్యలోంచీ బయటికి రాదని, చివరికి ఎకరా కయ్య మొత్తం కోసి కయ్య చుట్టూ మూగిన జనానికి నమస్కరించి ప్రాణాలు విడుస్తుందనీ, పుల్లారెడ్డి పాశ్చాతాపడి ఆమె కోసిన ఎకరాఆమె పిల్లలకురాణించడంతో కథ ముగుస్తుందని, కథను కాశీవరపు వెంకట సుబ్బయ్య అత్యంత విషాద భరితంగా రాశారని ప్రభావవంతంగా సమీ క్షించారు.పల్లా రామారావు రంగనాయకమ్మ కథను ,షేక్పీర్ల మాహమూద్ అడపా రామకృష్ణ కథను, కామనూరురామ్మోహన్‌మల్లాది వెంకట కృష్ణమూర్తి కథను, పల్లా కృష్ణ ఎమ్వీ రామిరెడ్డి కథను, బాల గంగాధర్ తిలక్‌వడలి రాధాకృష్ణ కథనుసమీ క్షించారు.చివరగారచయితకాశీవరపు వెంకట సుబ్బయ్యను సన్మానించడంతో సభ ముగిసింది.

# ఉన్నత విద్య ఎడిఫై లక్ష్యం

ఎడిఫై చైర్మన్ అమర్నాథ్ రెడ్డి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తయారు చేయడమే ఎడిఫై స్కూల్ లక్ష్యమని పాఠశాల చైర్మన్ అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండలం కామనూరు సమీపంలో ఉన్న ఎడిఫై స్కూలు మొదటి వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఫై స్కూల్ చైర్మన్ అమర్నాథరెడ్డి మాట్లాడుతూ మొదటి సంవత్సరంలోనే ఎంతో నమ్మకంతో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.నిత్యం విద్యార్థులను తీర్చిదిద్దడంలో విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పించడంలో విశేష కృషి చేస్తున్నామని ప్రధానంగా ఇంగ్లీష్ విద్యా విధానాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. మరో రెండు మూడు సంవత్సరాలలో ఎడిఫై విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్ది సమాజంలో ఉన్నత శిఖరాలు చేరేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ మొదటి సంవత్సరంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామని విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలనునిర్వహించి తల్లిదండ్రులను అలరించారు. ముఖ్య అతిథులుగా మాజీ మండలాధ్యక్షుడు నంద్యాల రాఘవరెడ్డి, ప్రముఖ వైద్యులు ఎన్టీఆర్ వైద్య కళాశాల సభ్యులు కార్యవర్గ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త వంకదార వీరభద్రయ్య, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ సుధీర్ నాయుడు, మల్లికార్జున రావు, గీతాంజలి స్కూల్ శివరామిరెడ్డి, జీవన జ్యోతివిద్యాసంస్థలవ్యవస్థాపకుడుయత్యపురామిరెడ్డితదితరులు హాజరయ్యారు.

# అంగనవాడి సమస్యలు పరిష్కారం

▪ అంగన్వాడీలకు వేతనం పెంచిన కూటమి ప్రభుత్వం ▪ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్;** అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందిని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో అయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రాత్మక నిర్ణయాల ద్వారా నేడు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కొనియాడారు. అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది అని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికిప్రత్యేకంగానిధులు కేటాయించినట్లు చెప్పారు, అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అయనతెలియజేసారు.58,204మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని తెలిపారు, స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలుఅందుతున్నట్లుచెప్పారు,అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 నుంచి 96 శాతానికి పెరగడం కూటమి ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని అన్నారు, గ్రాడ్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేస్తూ గ్రాడ్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ. 20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచింది అని చెప్పారు, అంగన్వాడీ సెంటర్‌కు టీవీ , ఆర్‌ఓలు, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు, పిల్లలకు పాఠాలు చెప్ప డానికి ఆట వస్తువులు, వంటకోసం ఇండెక్షన్ స్టవ్ లు వంటపాత్రాలు ఇచ్చినట్లు చెప్పారు, రాష్ట్ర వ్యాప్తంగా 5000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయిలో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించడం, కొత్తగా 5000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనున్నట్లు తెలిపారు, అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 అంశాలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు,.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి నెల ఒకటో తేదినే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని చెప్పారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీసే స్థితికి గత ప్రభుత్వం తీసుకొచ్చిందని అయన విమర్శించారు, గత ప్రభుత్వంచేసినఅప్పులకు ఇప్పుడు వస్తున్న అదాయానికి మరిన్ని అప్పులు తెచ్చి వడ్డీలు కట్టే దుస్థితి నెలకున్నదని దుయ్యబట్టారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రినారాలోకేష్అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయట పడేలా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయుడు సమాజ నిర్మాత

– ఆ వృత్తి పవిత్రమైంది – కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుడు సమాజ నిర్మాతని, ఆ వృత్తి ఎంతో పవిత్రమైందని కాంగ్రెస్ సీనియర్ నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుడు సివిరమణారెడ్డి పదవివిరమణ కార్యక్రమంలో తులసిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వివిధఉన్నతమైన పదవులు అలంకరించినతనకు ఉపాధ్యాయ,అధ్యాపక వృత్తితృప్తి నిచ్చిందన్నారు. ఉద్యోగుల్లో పదవి విరమణ అనివార్యమని, జీవన ప్రస్తానం దీనితో ఆగిపోకూడదని,రెండోఇన్నింగ్స్‌ప్రారంభించాలన్నారు. ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు వీరారెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణయ్య, రాజశేఖర్, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అంగన్వాడిలకు అండగా కూటమి ప్రభుత్వం

▪ వైకాపా ప్రభుత్వంలోనే ఆర్థిక రంగం దివాలా ▪ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్;** అంగన్వాడీ కార్యకర్తలకు,ఆశా వర్కర్ల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.ఆదివారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు చమర్తి జగన్ మోహన్ రాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని చరిత్రలోనే తొలిసారి రెండుసార్లు అంగన్వాడీల జీతాలు పెంచిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అంతేకాకుండా ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,చమర్తి తెలిపారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఏర్పడిన వెంటనే అంగన్వాడి కేంద్రాల మౌలిక సదుపాయాలపైప్రభుత్వంప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యూటీ కలలు కూటమి ప్రభుత్వం నిజం చేసిందని,గ్రాట్యూటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లోనే దాదాపు 20 కోట్లు కేటాయించి,అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే అంగన్వాడీలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని పూర్తిగా దివాలా తీసి వెళ్లిందని,రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతోపాటు,అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని వైకాపా పై చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైవీయూ దత్తత గ్రామంలో "స్వచ్ఛ భారత్"



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం దత్తత గ్రామమైన కొప్పర్తిలోవాలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సేవలందించారు.ఎన్.ఎస్,ఎస్ మొదటి విభాగం ప్రత్యేక శిబిరాలను నిర్వహణ అధికారి డా. ఎ. అమృత్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు తళ్లూరు శ్రీనివాస్ హాజరై వాలంటీర్లకు సూచనలు, సలహాలను అందించి స్వచ్ఛ భారత్ ప్రాముఖ్యతను వివరించారు. వాలంటీర్లు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, సచివాలయం పరిసర ప్రాంతాలలోని కలుపు మొక్కలు, వ్యర్థాలను గిల శుభ్రం చేశారు. ఈ శిభిరంలో వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య వై. సుబ్బరాయుడు, ఆచార్య పి.వి. వరప్రభాకర్, లక్ష్మీనరసమ్మ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్టీ పునరుద్ధరణకై జరిగే పోరాటంలో వాల్మీకులు భాగస్వాములు కావాలి

- వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్లపై పార్లమెంట్,అసెంబ్లీలో ప్రస్తావనపై కృతజ్ఞతలు
- విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చ డంపైన బడ్జెట్ సమావేశాల్లో అటు పార్లమెంట్ సమావేశాలలో ఇటు శాసనసభలో గొంతు విప్పిన ఎంపీలు,ఎమ్మెల్యేలకు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ధన్యవాదములు తెలిపారు. ఆదివారం స్థానిక బేబీ వెల్కమ్ హోమ్ నందు విఆర్ఎస్ఎస్ కార్యవర్గ సమావేశం వాల్మీకి బోయలు,వాల్మీకి యువతతో కలసి భవిష్యత్తు కార్య చరణపైన సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఐదు దశాబ్దాలుగా కలగా మిగిలిన వాల్మీకుల ఎస్టీ సాధన కోసం జాతిని మేల్కొల్పి కార్యోన్ముఖులు చేయడం కోసం గ్రామస్థాయి నుండి క్షేత్ర స్థాయిలో పోరాడడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపైన మాట్లాడిన నంద్యాల ఎంపి బైరెడ్డి శబరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకుల గురించి మాట్లాడిన ఎమ్మెల్యేలు పార్థసారధి,కాలువ శ్రీనివాసులు, రఘురామ కృష్ణమ రాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితలకు కృతజ్ఞతలు తెలిపారు.రాజకీయ నాయకులు ఎన్నికల్లో మాత్రమే ఓటు బ్యాంకుగా వాల్మీకులను వాడుకొని గెలిచిన తరువాత మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం సుబ్రమణ్య కమిటీ వేసి వాల్మీకులను తప్పక ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.వైయస్సార్సిపి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టిలో చేరుస్తామని మోసం చేశారని,అనంతరం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు తాము అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి రెండేళ్ళు గడుస్తున్నా సాకారం చేయలేదన్నారు.కావున వాల్మీకి బిడ్డలు పోరాటానికి ముందుకు వస్తేనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి మన డిమాండ్లకు తలొగ్గి న్యాయం చేసే పరిస్థితి ఉంటుందన్నారు.ఎస్టీ బిల్లు పునరుద్ధరణ జరిగే వరకు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకురావడానికి వాల్మీకి బిడ్డలు పోరాటానికి కలిసి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాలు,మండలాలు, పట్టణాల నుంచి వాల్మీకి బిడ్డలు భాగస్వాములై తమ హక్కుల సాధన కోసం పోరాడటానికి కదం తొక్కాలని పిలుపు నిచ్చారు.ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు చెన్నం శ్రీరాములుని ప్రకటించారు.దీనిపై ఆయన స్పందిస్తూ తమపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన అధ్యక్షులు,సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధన సమితి నాయకులు విజయ్ మోహన్,వాల్మీకిపురం విష్ణు చైతన్య,బార్లపల్లి ఆనంద్,బొగ్గిటివారిపల్లి శివ,గౌరమ్మ,పార్వతమ్మ,చెన్నం శ్రీరాములు,తేజ,వీర,చీకిలబైలు మధు,బి.ముని లక్ష్మి,బి.శంకరమ్మలు,గారబురుజు వెంకట రమణలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,సరైన ప్రణాళికతో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- సాయివిద్యానికేతన్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్
- హాజరైన స్టూడెంట్ మోటివేషనల్ స్పీకర్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డిరాము



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరు గట్టువారిపల్లి,చౌడేశ్వరి నగర్,సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై మోటివేషనల్ క్లాస్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎం.రెడ్డెప్ప తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజ్ఞ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్స్ రైటర్,స్టూడెంట్ మోటివేషనల్ స్పీకర్ ప్రొఫెసర్,డిపార్ట్మెంట్ ఆఫ్ బేసిక్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్,మదనపల్లి విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నుండి విచ్చేసిన డాక్టర్ ఎం.రెడ్డి రాము మాట్లాడుతూ విద్యార్థులు డిజిటల్, పోటీ ప్రపంచంలో ఉన్నారని క్రమశిక్షణతో ప్రతి రోజూ ప్రణాళికా బద్ధంగా చదవాలని,10వ తరగతి తరువాత విద్యార్థులు మంచి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇంకా మ్యాథ్స్,సైన్స్,ఇంగ్లీషులో మంచి స్కిల్స్ పెంచుకోవాలని,ఉద్యోగ అవకాశా లను బాగా ఉపయోగించుకోవాలని తెలిపారు. కాలేజీ చదువుల్లో మెడిసిన్,ఫాషన్ డిజైన్,బ్యూటీ ప్యారెల్,అగ్రికల్చర్ డిప్లొమా, వెటర్నరీ, సెరికల్చర్, కోర్సుల గురించి తెలిపారు.10వ తరగతి తరువాత విద్యార్థులుఉద్యోగంకోసంజనరల్ మ్యాథ్స్, ఆప్టి ట్యూడ్, అర్థమెటిక్,లాజికల్ రీజనింగ్,జనరల్ ఇంగ్లీష్ ఇంకా కమ్యూనికేటివ్ స్కిల్స్ లో రోజూ ప్రాక్టీస్‌చేయాలనితెలిపారు.కరెస్పాండెంట్ అనంతరంఎం.శ్రీనివాసరావుమాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఇలాంటి మోటివేషనల్ క్లాస్ ద్వారా మంచి లైఫ్ స్కిల్స్,పోటీ ప్రపంచంలో ఉద్యోగంలో విజయం సాధిస్తామని ధీమా లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఎం.రెడ్డెప్ప,మ్యాథ్స్ టీచర్‌బి.ప్రతాప్‌రెడ్డి,రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎం.రెడ్డి రాము,10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# టిటిడి పవిత్రతను దెబ్బతీసేందుకు ఆగని వైకాపా కుట్రలు

- అందులో భాగంగానే ఛైర్మన్ బి.ఆర్ నాయుడుపై అసత్య ప్రచారాలు
- టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టిటిడి పవిత్రత ను దెబ్బతీసేందుకు వైఎస్సార్సీపీ కుట్రలు ఆగడం లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.ఆదివారం నిమ్మనపల్లి కూడలిలోని టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ,రాచవేటివారిపల్లె గ్రామకమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,రాటకొండ ఉషారాణి,తెలుగు యువత నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు శివకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గండికోట గణేష్,విద్యాసాగర్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.జే వెంకటేష్ మాట్లాడుతూ వైసిపి పాలనలో తిరుమల లడ్డూను కల్తీ చేశారని,దాని నుండి ప్రజల దృష్టి మరలించడానికే టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడుపై సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం మొద లెట్టిందన్నారు.వారు చూపించిన వీడియోలో విమానాశ్రయంలో,ట్యాక్సీ ఎక్కే సమయంలో మరియు ఓ మహిళతో ఉన్న ఇంటిలో వేర్వేరు దుస్తుల్లో ఉన్నట్లు చూపించడం జరిగిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ (ఏఐ) సాంకేతికతను వినియోగించి బి.ఆర్.నాయుడు ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇటువంటి దుష్ప్రచారానికి వైసిపి తెరతీసిందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బి.ఆర్ నాయుడుని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మనుగా నియమించిందని,ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ తిరుమల పవిత్రతను కాపాడుతూ హిందూ మనోభావాలకు అనుగుణంగా టీటీడీని అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. గోశాలలో ఆవులకు పశుగ్రాసం లేక మృతి చెందుతున్నాయని పెద్ద ఎత్తున ప్రచారం చేశారని,అది పూర్తిగా అసత్యమని తేటతెల్లమైందన్నారు.గతంలో వైసీపీకి చెందిన భూమన కరుణాకర్ రెడ్డి,వైవీ సుబ్బారెడ్డిలు టిటిడి ఛైర్మన్లుగా వ్యవహరించి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిం చారు. పవిత్రమైన తిరుమలలో అన్యమత ప్రచారం నిర్వహించి హిందువుల మనోభావాలను దెబ్బ తీశారని దుయ్యబట్టారు.దేవుడితో రాజకీయాల చేస్తే పుట్టగతులుండవని,పవిత్రమైన తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసినందుకు భగవంతుడు ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశాడని,అది ఆ పార్టీ నాయకులు గుర్తించుకోవాలన్నారు.అనంతరం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి విజయమ్మ మాట్లాడుతూ ఎప్పుడూ ఎదుటివారిపై బురద జల్లడమే వైసీపీ నాయకుల పని అన్నారు. తప్పులు ఆ పార్టీ నాయకులు చేసి ఎదుటివారిపై ఆపాదించడం వారికి పరిపాటేనని ఎద్దేవా చేశారు.వాస్తవానికి బి.ఆర్ నాయుడు టీటీడీని ఎంతో సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారని భక్తులకు సత్వర దర్శనం,నాణ్యమైన అన్నప్రసాదం అందించడంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు.అటువంటి వ్యక్తిపై దుష్ప్రచారం చేస్తే దేవుడు క్షమించడన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమ తప్పులు తెలుసుకొని తిరుమల శ్రీవారికి,బిఆర్ నాయుడుకి క్షమాపణ చెప్పాలని,ఇకమీదట ఇలాంటి దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# ఆత్మ విశ్వాసంతో అధ్భుత ఫలితాలు సాధించాలి

– వ్యక్తిత్వ వికాస నిపుణుడు డా.ఓ వెంకటేశ్వర్ రెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** పదోతరగతి పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని, అధ్భుతమైన ఫలితాలు సాధించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డా.ఓ. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విధ్యార్థులకు పలు దిశానిర్దేశాలిచ్చారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దీనికి అణుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత దాగి ఉంటుందని, దిన్ని గుర్తించి ఆ రంగంలో కృషి చేస్తే గొప్ప స్థాయికి చేరవచ్చన్నారు. అనంతరం కరస్పాండెంట్ బివిఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ తమ జీవితంలో ఒక స్థాయికి చేరినంతరం మూలలను మర్చిపోకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలన్నారు. పాఠశాల వ్యవస్థాపకుడు కృష్ణారెడ్డి పరిక్షల్లో పాటించాల్సిన మెళకువలను వ్యక్త పరిచారు. విధ్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3న చంద్ర గ్రహణం సందర్భంగా శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం మూసివేత

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 3వ తేదీ మంగళవారం ఫాల్గుణ పూర్ణమ రోజున కేతు గ్రస్త చంద్రగ్రహణం సంభవించునని, ఈ సందర్భంగా ఉదయం స్వామివారి మహా నైవేద్య అనంతరం ఆలయం మూసి వేయబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి.రమణ, ఆలయ ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యులు తెలిపారు. మళ్ళీ బుధవారం స్వామివారి సుప్రభాత సేవ పుణ్యాహవాచనం సంప్రోక్షణ తదనంతరం స్వామివారి దర్శనం ప్రారంభం అవుతుందని వివరించారు.

# విద్యార్థి, యువజన నాయకుల ఇఫ్తార్ విందు

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని విద్యార్థి యువజన నాయకులతో ఇఫ్తార్ విందు ఆదివారం సాయంత్రం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మరియు ఐడియల్ యూత్ మూవ్‌మెంట్, ప్రొద్దుటూరు సంయుక్తంగా నిర్వహించాయి. వివిధ విద్యార్థి యువజన సంస్థల అధ్యక్షులు, నాయకులు, మేధావులు మరియు సామాజిక కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభంలో నిర్వాహకులు రమజాన్ మాసం యొక్క ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతను వివరించారు. ఇఫ్తార్ కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాకుండా, పరస్పర అవగాహన, సామరస్యం మరియు సోదరభావాన్ని పెంపొందించే వేదిక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చర్చల్లో ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఉన్న సవాళ్లు, విద్యార్థుల మానసిక ఒత్తిడి, పెరుగుతున్న విద్యా ఖర్చులు, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య లోపం వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. విద్యార్థుల సాధికారత కోసం సంయుక్త కార్యాచరణ అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, సామాజిక మాధ్యమాల ప్రభావం, దిశా నిర్దేశం లోపం వంటి అంశాలపై కూడా చర్చించారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలంటే నైతిక విలువలతో కూడిన నాయకత్వం అవసరమని వక్తలు పేర్కొన్నారు. సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేయడం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడం మరియు నిర్మాణాత్మక సంభాషణల ద్వారా సమాజ పునర్నిర్మాణానికి కృషి చేయాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.



# నగర అభివృద్ధిలో అధికారుల నిర్లక్ష్యం తగదు




జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక అధ్యక్షుడు నూకల పెంచలయ్య

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప కార్పొరేషన్ సంపన్నులకు మాత్రమే సేవలు అందిస్తున్నదనీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయడంలో కార్పొరేషన్ అధికారులు, అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నూకల పెంచలయ్య ఆరోపించారు.నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప నగరంలో వెనుకబడి ఉన్న ప్రాంతాలు ముఖ్యంగా మురికివాడలలోమౌలికసదుపాయాలులేవన్నారు. దీనివల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్ని మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం దక్కలేదన్నారు. నగరానికి చుట్టుపక్కల ఉన్న స్లం ఏరియాలలో రోడ్లు, మురికి కాలవలు అధ్వానంగా ఉన్నాయని చెప్పారు.కొన్ని చోట్ల మురికి కాలువలు లేవని, రోడ్లు ఉన్నా మురికి కాలువలు లేవని తెలిపారు. ప్రతి సంవత్సరము విడుదల చేస్తున్న కార్పొరేషన్ నిధులు వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించడంలో కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు కూడా పట్టించుకున్న పాపన పోలేదని తెలియజేశారు. స్లమ్ ఏరియాలలో అధిక శాతం ప్రజలు ఆటో డ్రైవర్, బిల్డింగ్ వర్కర్ల గాను, షాపింగ్ మాల్స్ లో పనిచేసేవారు, ఇతరత్రా దిన కూలి చేసుకుంటూ జీవించేవారు అధికంగా ఉన్నందువలన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎలక్షన్ల సమయంలో మాత్రం అందరూ వస్తారని ఓట్లు అడుగుతారని ఓట్లు అయిపోయిన తర్వాత తిరిగి ఐదు సంవత్సరాల వరకు ఈ ఏరియాలలో అడుగు పెట్టారని ఇది చాలా దుర్మార్గమైన విషయమని అన్నారు. ఈ మధ్యకాలంలో కడప తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుల శ్రీనివాసులురెడ్డి కార్పొరేటర్ల సమావేశంలో కార్పొరేటర్లందరినీ బాగా అభివృద్ధి చేస్తున్నారని పొగడడం విడ్డూరంగా ఉందన్నారు. నూతనంగా కార్పొరేషన్ పదవులు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ,నగర మేయర్ మురికివాడల పైన దృష్టి పెట్టి మౌలిక వసతులు కల్పించాలని అందులో ముఖ్యంగా డ్రైనేజీ కాలువలు సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోనగరనాయకులుమల్లెల నారాయణ ,బత్తల లక్ష్మి నరసయ్య, నరసింహులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో ఏపీ దేశానికే ఆదర్శం

- ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హర్షం
- 14వ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాల అమలులో ఏపీ అగ్రగామి నిలుస్తోందని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో అఫ్ శీనా) పేర్కొన్నారు. పట్టణంలోని 14వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన అందజేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయమన్నారు.ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్లు అందజేయడం ఆనవాయితీ అయితే మార్చి ఒకటి ఆదివారం రావడంతో ఒకరోజు ముం దుగానే పెన్షన్లను అందజేసి అవ్వతాతలు, వితంతువులు,దివ్యాంగులలో ఆనందం నింపడం జరిగిందన్నారు.రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు బాటలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పయనిస్తున్నారని నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తూఅందరి అభిమానాన్ని చూరగొంటున్నారని ప్రశంసించారు.అటు సీఎం చంద్రబాబు సారధ్యంలో ఇటు ఎమ్మెల్యే జహా నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని ఆయన తెలిపారు.

# దేవరగట్టులో నేడు కనక రుద్రమ్మ తిరునాళ్లు



**పుల్లంపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని దేవరగట్టు వద్ద వెలసిన శ్రీ కనక రుద్రమ్మ అమ్మవారి వార్షిక తిరునాళ్లు (కంప తిరునాళ్లు) నేడు ఘనంగా నిర్వహించబడనున్నాయి. భక్తుల కొంగుబంగారం గా ఆరాధించబడే కనక రుద్రమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, బలులు, జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి.చుట్టుపక్కల గ్రామాలైన అనంతయ్యగారిపల్లి, పీవీజీ పల్లి, రామసముద్రం, అగ్రహారం, దండ్లోపల్లి, బలిజపల్లి, చెన్నైగారిపల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామాల నుంచి ప్రత్యేక చాందిని బండ్లు, డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.గత అనేక దశాబ్దాలుగా జరుగుతున్న ఈ జాతరకు చారిత్రక, సాంప్రదాయ ప్రాధాన్యత ఉంది. భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి బలులుఅర్పించడం, పల్లకీ సేవ, ప్రత్యేక హారతులు నిర్వహించడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. గ్రామీణ ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఈ తిరునాళ్లు స్థానికులకు మాత్రమే కాకుండా పరిసర మండలాల ప్రజలకు కూడా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి.ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు శాంతి భద్రతలు పాటిస్తూ తిరునాళ్లలో పాల్గొనాలని వారు కోరారు.

# పీలేరులో ఉర్దూ కళాశాలను మంజూరు చేయాలి




**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ కేంద్రమైన పీలేరులో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ముస్లింలు కోరుతున్నారు. ఇక్కడ మైనారిటీలు 60 శాతం ఉన్నారు. ప్రభుత్వం తెలుగు భాష అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ ఉర్దూ కళాశాల మంజూరు పై ఉర్దూ భాష అభివృద్ధి పై చొరవ చూపలేదు. సుమారు 20 సంవత్సరాలకు మునుపు ఉర్దూ పాఠశాల పదవ తరగతి వరకు ప్రారంభించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక ఇండ్ల వద్దనే ఉంటున్నారు. రాయచోటి లో ఉర్దూ కళాశాల ఉన్నప్పటికీ ఆర్థిక స్తోమత లేక తమ ఆడ బిడ్డలను రాయచోటికి పంపించి చదివించలేక ప్రస్తుతం పరిస్థితులలో వెనుకంజ వేస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యం తెలుగు పాఠశాల లను,కళాశాల లను ఏర్పాటు చేసుకున్నారు కానీ ఉర్దూ కళాశాలను ఏర్పాటు చేయుటకు వెనుకంజ వేస్తున్నారు దీనికి తోడు శాసనసభ్యులు కూడా ఉర్దూ భాష అభివృద్ధి పై చొరవ చూపలేదు దొడ్డిపల్లి గ్రామం సర్వేనెంబర్ 2022లో విస్తరణం 14.82 సెంట్లు భూమి పీర్ల మాన్యంగా ఉన్నది. ఈ భూమిలో కొత్తగా నిర్మించిన ఉర్దూ పాఠశాల భవనమును శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. 2019లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రికి విన్నవించిన పట్టించుకోలేదు. పీలేరు వాసులు ఉర్దూజూనియర్‌కళాశాలనుమంజూరు చేయించాలని విన్నవించారు గత సంవత్సరం ఉర్దూ భాషాభివృద్ధి చైర్మన్ పీలేరుకు వచ్చారు వారిని కూడా మైనారిటీలు కళాశాల మంజూరు విషయాన్ని వివరించారు కానీ ఎవరు కూడా శ్రద్ధ చూపలేదు పీలేరు పట్టణానికి రాష్ట్రస్థాయిలోనే కాక దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్నది మాజీ ముఖ్యమంత్రి పీలేరు నియోజకవర్గానికి చెందిన వ్యక్తి పీలేరు పట్టణం తిరుపతి రాయచోటి మదనపల్లి చిత్తూరు నడిపిబొడ్డున ఉన్నది అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయిజాతీయబ్యాంకులుఉన్నాయి.ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి స్పందించాల్సి ఉంది.

# అత్యంత వైభవంగా నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

– స్వామివారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా ప్రసిద్ధిగాంచిన తరిగొండ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.స్వామివారికి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు తండోపతండాలుగా తరలి వెళ్తున్నారు.ఆదివారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం తోపాటు రాత్రి తిరణాల ఉండడంతో భక్తులు చాందిని బండ్లను కట్టి ఊరేగింపుచేసి మొక్కులు తీర్చుకున్నారు.ఇందులో భాగంగా మదనపల్లె మండలం,అంకిశెట్టిపల్లికి చెందిన టైలర్ అసోసియేషన్ కార్యదర్శి పార్థసారథి,చారిత్రాత్మకమైన నరసింహస్వామి ఆలయానికి చాందినీ బండిని కట్టి,ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక భక్తిని చాటుకున్నారు.కదిరి దేవాలయం తర్వాత ప్రసిద్ధి చెందిన తరిగొండ నరసింహస్వామి ఆలయానికి చాందిని బండ్లు ఏర్పాటు చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి ధూప,దీప నైవేద్యాలు సమర్పించారు.చెక్కభజనలు,కోలన్న కట్టెలు, పిల్లనగ్రోవిలు భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మదనపల్లె నుంచి అధిక సంఖ్యలో భక్తాదులు,టైలర్ అసోసియేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం వైయస్సార్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా శీలం శివకోటిరెడ్డి

– తనను కార్యవర్గ సభ్యులుగా నియమించిన జగన్ మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి, రామ భూపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలకు కృతజ్ఞతలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా కార్యవర్గ సభ్యులుగా దువ్వూరు మండలం భీముడుపాడు గ్రామానికి చెందిన శీలం శివకోటిరెడ్డి అను తనను నియమించినట్లు అయన తెలిపారు. ఆదివారం శివకోటిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనను అఖిల భారత రెడ్డి సంఘం వైఎస్ఆర్ కడప జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డిలు తనకు ఈ పదవి నియమించినందుకు అభినందనలు తెలుపుచున్నాను అని అన్నారు. జిల్లాలో అఖిల భారత రెడ్డి సంఘమును బలోపేతం చేస్తానని, రెడ్డి జాతికి నా సాయి శక్తుల కృషి చేస్తానని,రెడ్డి అభివృద్ధి కొరకు మహిళల రక్షణ కొరకు సంక్షేమం కొరకు నా వంతు కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, రెడ్డి సంఘము లోని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని శివ కోటిరెడ్డి తెలిపారు

# మనసును, శరీరాన్ని ఏకం చేసేది యోగా

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మనసును శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగా అని ఆర్డీవో చిన్నయ్య , యోగ గురువు వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో యోగ ప్రారంభించి 12 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శారీరకంగా దృఢత్వం పెంచడంతోపాటు, మానసిక ఉల్లాసం కలిగించడంతోపాటు, ఒత్తిడి తగ్గించడానికి యోగ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు గంట పాటు యోగ చేయడం అలవాటు చేసుకో వాలన్నారు. పలువురు సాధకులు, వక్తలు యోగ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. సాధకులు చేసిన యోగ ఆశ్రమాలు ప్రేక్షకులను ఎంతగానో లభించాయి. ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, పుల్లారెడ్డి,అన్నపూర్ణమ్మ , డాక్టర్ గంగాదేవి, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్‌మాజీచైర్మన్‌తూగుంట్ల మధుసూదన్‌రెడ్డి, యోగ సాధకులు పాల్గొన్నారు




# వలస దారి పట్టిన గోమాత

## ఆహారం సమకూర్చేందుకు ఆవుల నడక దారి

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** వేసవి కాలం మొదలయ్యే సమయానికి అధిక సంఖ్యలో ఉన్న గోవులు ఆహారం వెతుక్కోవడానికి వలస బాట కొనసాగు తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం, చిట్వేలి మండల కేంద్రంలో నుండి రాయచోటి, పరిసర ప్రాంతాల నుండి సుమారు 250 గోవులు ప్రధాన రహదారిపై వెళుతుంటే చూసిన ప్రజలు ఆవేదనకు గురయ్యారు. గోవులను తీసుకు వెళుతున్న వారిని అడిగితే వేసవికాలం వస్తుంది కాబట్టి గోవులకు మేత ఎక్కడ ఉంటుందో అక్కడికి తోలుకుంటూ వెళతామని వారు చెప్పారు. సరే వారు ఎక్కడికి తోలుకు వెళుతున్నారు అనే ఆరా తీస్తే నెల్లూరు జిల్లా ప్రాంతంలో వరి కోతలు మొదలవుతాయి కోత ముగిసిన ఆ పొలంలో గోవులను తోలి అక్కడున్న గడ్డి గోవులకు ఆహారంగా అందుతుం దని అందుకని తీసుకు వెళుతున్నట్లు తెలిసింది. కానీ గోవులను చూస్తే బక్క చిక్కిపోయి నడవలేని స్థితిలో నడుస్తూ వెళుతున్న గోవులు వందల కిలో మీటర్లు గోవులు నడవాలంటే ఎంత కష్టమో ఆ గోమాతకే తెలుసు అని దారి పొడవునా చూసిన ప్రజలు గోవులను పెంచే ప్రేమికులు వారి బాధను వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడి. వందల సంఖ్యలో గోవులను పెంచేవారు ముఖ్యంగా వాటికి దాన ఎకరాలలో గడ్డి ప్రత్యేకంగా పెంచడం జరుగు తుంది.కానీకొందరుగోవులను పెంచేవారు. వాటికి మేత ఎక్కడ దొరుకుతుందో అక్కడికి కొందరు కాపలాదారులను ఏర్పాటు చేసి వాటి వెనుక పంపిస్తారు. తిరిగి మల్ల ఎప్పుడు వస్తాయి అని ఆ గోవులు తీసుకుని వెళుతున్న వారిని అడిగితే మన ప్రాంతంలో పుష్కలంగా గడ్డి రావాలంటే వర్షం కురవాలని వర్షం కురిసిన తరువాత పుష్కలంగా గడ్డి ఉంటుందని తిరిగి వలస బాట పట్టిన గోవులు సొంత గూటికి చేరుకుంటాయని గోవులను తీసుకుని వెళ్తున్న వారు చెప్పారు. ఏది ఏమైనా గోవుల వెంట ఉన్న చిన్న దూడలు నడవలేక ఇబ్బంది పడుతున్నాయి. ఎలాంటి ప్రమాదమైనా



జరిగితే ఏమి చేస్తారని ఆ తీసుకు వెళ్లే వారిని అడిగితే కొన్ని నడవలేక మధ్యలో చనిపోతాయని వాటిని అక్కడే వదిలేసి మిగిలినవాటిని తీసుకువెళ తామని సమాధాన మిచ్చారు. గో సంరక్షణ పై ప్రత్యేక చట్టం వచ్చినంత వరకు గోవుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినంత వరకు గోవుల తరలింపు వాటి సంరక్షణ వంటి విషయాలపై ఎవరి పాటికి వారు చెప్పుకోవాల్సిందే తప్ప ఒక చట్టబద్ధమైన విధానాన్ని తీసుకువచ్చిన అంతవరకు ఇలాంటి పరిస్థితులు ఉంటాయని పశు ప్రేమికులు అంటున్నారు. గోవులకు మంచి జరగాలని గోవుల ఆహారం పట్ల ప్రత్యేక చొరవ ప్రభుత్వం తీసుకునేలా ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# శ్రీచైతన్యలో ప్రేరణాత్మక ఉపన్యాసం

## – ముఖ్య అతిథిగా డిజీ రామ్మూర్తి హజరు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి ప్రత్యేక ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రేరణాత్మక వక్త డీజీ రామ్మూర్తి హజరై విధ్యార్థులకు అమూల్యమైన సలహాలు సూచనలు చేశారు. పదోతరగతి పరీక్షలు భవిష్యత్ కీ పునాది వంటిదని తెలిపారు. సమయపాలన, క్రమశిక్షణ, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం తోడుంటే విజయాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. అనంతరం విధ్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అలాగే కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యం అనేదే ఏది లేదన్నారు. పది పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరన

## – ఏఐటియుసి సీనియర్ నాయకులు రాధాకృష్ణ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మి కులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించబడుతున్నాయని ఏఐటియుసి సీనియర్ నాయకులు రాధాకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాల యంలో ఏఐటీయూసీ అనుబంధ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి గుర్తింపు కార్డు పొందిన కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రస్తుతం గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు నాలుగు ప్రధాన పరిహారాలు కార్మికుల కుమార్తెల వివాహ కానుక రూ.40 వేలు,ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రి యలకు రూ.20 వేల 72 గంటల్లో అందించబ డునని కార్మిక శాఖ అధికారులు తెలిపారని ఆయన అన్నారు. ఈనెల ఒకటవ తేదీ నుండి జరిగిన క్లెయిమ్ లు మాత్రమే తీసుకుంటారని గుర్తింపు కార్డులను కార్మికులు రెన్యువల్ అయి ఉంటేనే అధికారులు అనుమతిస్తారని తెలిపారని అన్నారు. నాలుగు ప్రధాన పరిహారాలు పొందాలంటే కార్మికులు తమ గుర్తింపు కార్డును తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తింపు కార్డు లేని కార్మికులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, నామిని ఆధార్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ అప్లికేషన్ తో జతపరిచి 110 రూపాయలు చెల్లించి గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసంఘం నాయకులు ప్రతాప్ రెడ్డి, ఆళ్లగడ్డసురేష్,బుజ్జి,చిరంజీవి,సాధక్, శ్రీనివాసులు, దయాకర్, దస్తగిరి, నాగరాజు, షరీప్, బాబా, వెంకటరాముడు, కొండారెడ్డి, శ్రీనివాసులు, రామక్రిష్ణ లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థను సందర్శించిన ఎస్.ఐ నాగేశ్వర రావు

## – ఘనంగా సన్మానించిన సంస్థ నిర్వహకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి టూటౌన్ ఎస్.ఐగా బాధ్యతలు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు ఆది వారం చైతన్య సంస్థను సందర్శిం చారు.ముందుగా ఆయనను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు ఆప్యా యంగా పలకరిం చారు. ముందుగా ఆయన పిల్లల యోగక్షేమములు అడిగి తెలుసు కోవడమే కాకుండా వారికి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు.అలాగే ఆత్మ సంరక్షణ కోసం ధైర్యంగా ఉండాలని పిల్లలందరికీ తగు జాగ్రత్తలు తెలియ జేశారు. అనంతరం పిల్లలందరికీ మాంసాహారపు తినుబండారాలు మరియు కూల్ డ్రింక్స్ అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఇందులో భాగంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ఆయన సేవలను కొనియాడి మదనపల్లికి మరింత సేవా కార్యక్రమాలతో బలోపేతం చేయగలరని ప్రార్థించి ప్రత్యే కంగా ఆడపిల్లలకు సంరక్షణ కోసం ఎల్లప్పుడూ కృషి చేసే నాగేశ్వరరావుకి సంస్థ జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు.

# సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

**రాయచోటి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఖాదర్ భాష పేర్కొన్నారు. ఆదివారం నాడు రాయచోటి పట్టణం ప్రతిభా జూనియర్ కళాశాల నందు మానవతా నెలవారి సమావేశం అధ్యక్షులుజయచంద్రరెడ్డిఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి విశ్రాంత హెడ్మాస్టర్ ఖాదర్ భాషా అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి మానవత సంస్థ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్ర మాలు తో పాటు అవగాహన కార్యక్రమాలు వారికి వివరించడం జరిగింది.విపత్కర పరిస్థితులలో మానవత సంస్థ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమం అన్నారు.రాష్ట్ర నలుమూలల మానవత సేవలు విస్తరించేలా అందరిని ఒక తాటిపై తీసుకువచ్చి సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి, రాయచోటి మానవత ప్రధాన సభ్యులకు హృద యపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం అన్నారు. నేను కూడా మానవత సంస్థ లో సభ్యత్వం తీసుకొంటూ భవిష్యత్తు కార్యక్రమాలకు నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఖాదర్ భాష తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెం కటరమణ, రాయచోటి చైర్మన్ అరమటి శివగంగ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, సెక్రెటరీ వెంకటరమనాయుడు, ఆత్మీయ సహకార కమిటీచైర్మన్‌చింతంరెడ్డివెంకటరామిరెడ్డి, ఉపాధ్య క్షులు గంగాధర్ నాయుడు, మాజీ అధ్యక్షులు ఖాద ర్బాషా, వృక్షరక్షణ సమితిసభ్యులు తులసి రెడ్డి, విల్వపతి రెడ్డి,శివా రెడ్డి, మానవత సంస్థ డైరెక్టర్లు, మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మానవత సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.. రాయచోటి రింగ్ రోడ్డు లక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, దీప బ్లడ్ బ్యాంక్ మానవ



తార సంస్థ సమష్టిగా రక్తదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మానవతా ప్రధాన సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మానవతా సభ్యులు మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలతో పాటు గర్భిణీలకు బాలింతలకు ఈ రక్తదానం కార్యక్రమాల ద్వారా సేకరించిన రక్తం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మానవత సంస్థ ఆధ్వర్యంలో అనేక ఉచిత వైద్యశిబిరాలురక్తదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు గుర్తు చేశారు. కేవలం సేవే కార్యక్రమాలు కాకుండా రక్తదాన కార్యక్రమాలు కూడా నిర్వహించి మానవత సమస్త వారు స్వచ్ఛం దంగా రక్తదానంచేయడం చాలా ప్రశంసనీ యమ మని లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ వైద్యులు పేర్కొన్నారు.

# జేఏసీ చైర్మన్‌గా జగన్నాథ్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తాలూకా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి జేఏసీ చైర్మన్ గా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఆదివారం ఎన్జీవో కార్యాలయంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సొసైటీ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో జేఏసీలు బలోపేతం చేయడానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలపై జేఏసీ పోరాటానికి ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు.. పులివెందుల తాలూకా జేఏసీ చైర్మన్గా ఎన్నికైన జగన్నాథ్ రెడ్డిని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల నేతలు అందరూ అభినందించి ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు అధ్యక్షుడు బండి విశ్వ నాథరెడ్డి ఎస్ టి యు దాదా ఎం ఎం యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్య నారాయణ రావు రామకృష్ణారెడ్డి రామగంగాధర్ రెడ్డి యాదవ్ గురు ప్రసాద్ గంగయ్య శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పీజీటీ పోస్టులు భర్తీ చేయాలి

## – యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ చెరుకూరు శ్రీనివాసులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** హైస్కూల్ ప్లస్ లో ఖాళీగా ఉన్న పిజీటీ పోస్టులు భర్తీ చేయాలని యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ని, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులుకోరారు. విజయవాడలోని యూటిఎఫ్ రాష్ట్ర కార్యలయంలో ఆయనను కలిసి హైస్కూల్ ప్లస్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రస్తు తం పనిచేస్తున్న పీజీటీ లను శాస్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరించి కొనసాగిం చాలని, వచ్చే వారంలో విద్యా అధికా రులతో జరిగే సమావేశంలో వీటిపై చర్చించాలని విన్నవించారు.అలాగేసంఖ్య ఉన్నటువంట "హై స్కూల్‌ప్లస్‌లోనేకొనసాగించాలని, వీటిని మూసివేసే




ప్రయత్నాలు చేస్తే ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పిజీటీల ఉద్యమాలను యూటిఎఫ్ సహాకారించాలని కోరారు.

# ఖరీదైన ఆపిల్ కంటే...చౌకైన జామతోనే ప్రయోజనం

– అమోఘమైన ఆరోగ్య ప్రయోజనాలు



**దువ్వూరు, మేజర్ న్యూస్** : హాయిరే హాయి జామపండు రోయి. అంటూ హాయిగా పాటయే కాదు. తియ్యగా నోరు తీపి చేసుకోవచ్చు. చూడగానే తినేయాలనిపించే జామపండు అందరికీ అందుబాటు ధరలో ఉంటుంది. అందరూ అమితంగా ఇష్టపడే ఈ జామపండు వగరు, తీపి, విత్తనాల రుచి కలిగి ఉంటుంది. చూడగానే నోరూరించే ఈ పండులో అమోఘమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మిగిలిన పండ్లతో పోల్చితే జామలో కాల్షియం, ఐరన్ ఎక్కువ. థాయ్ మెరూన్ రకం జామ పండ్లలో కెరోటినాయిడ్లూ, పాలీఫినాల్స్ శాతం కూడా చాలా ఎక్కువ. అందుకే ఈ పండ్ల తొక్క, గుజ్జు ఎర్రగా ఉంటుంది. మామూలుగానే జామలో యాంటీ ఆక్సిడెంట్లలో కెల్లా కీలకమైన పాలీపినాల్స్ పుష్కలంగా దొరుకుతాయి. జామలో ఉండే పోషకాలు అనేక వ్యాధులకు మంచి మందులా పనిచేస్తుంది. జామ పండు ఇష్టపడని వారుండరు. జామ చెట్టు దాదాపు అందరి ఇళ్లలో ఉ ంటుంది. తెలుపు, ఎరుపు రంగుల గుజ్జుతో కలిగి వగరూ, పులుపుతో ఉ శీడే ఈ జామచెట్టు ఆకు లోనూ హెల్త్ బెన్ఫిట్స్ ఉన్నాయి. జామపండు ను ఆంధ్రా యాపిల్, పేదవాడి యాపిల్ అని కూడా పిలుస్తారు. చెప్పాలంటే కాశ్మీర్ యాపిల్ కంటే అందరికీ అందుబాటులో ధరలో ఉండే జామపండులోనే ఎక్కువ ప్రయోజనాలు దాగున్నాయి. జామ పండు ఇష్టపడని వారుండరు. జామ చెట్టు దాదాపు అందరి ఇళ్లలో ఉంటుంది. తెలుపు, ఎరుపు రంగుల గుజ్జుతో కలిగి వగరూ, పులుపుతో ఉండే ఈ జామచెట్టు ఆకులోనూ హెల్త్ బెన్ఫిట్స్ ఉన్నాయి. జామపండు ను ఆంధ్రా యాస్ల పేదవాడి యాపిల్ అని కూడా పిలుస్తారు. చెప్పాలంటే కాశ్మీర్ యాపిల్ కంటే అందరికీ అందుబాటులో ధరలో ఉండే జామపండులోనే ఎక్కువ ప్రయోజనా లు దాగున్నాయి. జామపండు తక్కువ క్యాలరీలు తక్కువ కొలెస్ట్రాల్ గుణాలు కలిగి ఉంటుంది. అలాగే ఇందులో ఎక్కువ పోషక విలువలు ఉంటాయి. కాబట్టి రోజుకి ఒక్క జామపండు తింటే మంచిది. అంతేకాదు జామపండు శరీరంలో పొటాషియం గ్రహించాటాన్ని పెంచి శరీర కండరాలను దృఢ పరిచి కొవ్వుని తగ్గిస్తుంది. జామపండులో ఫైబర్ లేదా పీచు పదార్థం ఎక్కువ మోతాదులో ఉంటుంది. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల మలబద్ధకాన్ని నివారించవచ్చు. చిన్న వయసులోనే వచ్చే ముడతలు, చర్మం సాగుదల వంటి సమస్యలను జామపండు ద్వారా తగ్గించుకోవచ్చు. జామపండు చర్మాన్ని శు భ్రంగా, కాంతివంతంగా చేస్తుంది. అంతేకాకుండా. ఇది ముఖచాయని మెరుగుపరుస్తుంది. జామపండులో విటమిన్ ఏ, బి, సిలు పుష్కలంగా ఉ ంటాయి. శరీరానికి కావాల్సిన యాంటి ఆక్సిడెంట్లు జామ పండు ద్వారా పుష్కలంగా లభిస్తాయి. రోజు జామపండు తినటం వల్ల కంటికి సంబంధించిన సమస్యలు తొలగి పోతాయి. జామపండు విటమిన్ ఏ ని కలిగి ఉండటం వల్ల ఇదికంటిచూపును అభివృద్ధి చేస్తుంది. జామపండులో టమాటోల కన్నా ఎక్కువ లైకోపిన్ ఉంటుంది. లైకోపిన్ యూవీ కిరణాల నుంచి చర్మాన్ని చెడిపోకుండా, క్యాన్సర్ బారిన పడకుండా రక్షణ కల్పిస్తుంది. కొన్ని రకాల ఆరోగ్యానికి బాగా సహాయ పడుతుంది. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల రుతుచక్ర సమస్యలు, బ్రెస్ట్ క్యాన్సర్ వంటివి రాకుండా నివారిస్తుంది. అలాగే మగవాళ్లలో ప్రొస్టేట్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. జామపండు ప్రతి రోజు తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి, అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. జామపండులో ఉండే ఫ్లావనాయిడ్స్ అయిన బీటాకెరోటిన్, లైకోపిన్ ఉపిరితిత్తుల ఆరోగ్యానికి సహాయపడతాయి. లంగ్స్ లో వచ్చే అనారోగ్య సమస్యలను మొదట్లోనే నివారించే గుణం జామపండులో ఉ , ంది. జామకాయలో బి కాంప్లెక్స్ విటమిన్స్ అయితే బి6, బి9తోపాటు విటమి న్ ఈ. విటమిన్ కె ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో సహాయపడ తాయి. జామపండు అధికంగా ఫైబర్స్ ని కలిగి ఉండటం వల్ల జీర్ణక్రియ వ్యవస్థను శుభ్రపరచి, బోవేల్ కదలికలను ప్రోత్సహించటంలో తోడ్పడుతుంది. భోజనం తర్వాత జామపండు తీసుకుంటే జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఉ , దయం, రాత్రి భోజనం తర్వాత జామపండు తీసుకోవడం వల్ల మానసిక , ఒత్తిడి మాయ మవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. గుండెజబ్బుతో బాధపడే వారు ప్రతి రోజు భోజనంతో పాటు జామపండు



గుజ్జును మూడు నెలలపాటు తీసుకుంటే మంచి ఫలితముంటుంది. ఇందులో ఉండే పొటాషియం హార్ట్ డిసీజ్ లు రాకుండా నివారిస్తుంది. జామపండును రెగ్యుల ర్గా తీసుకోవడం వల్ల శరీరంలో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. జామపం డు తొక్క మధుమేహ వ్యాధి గ్రస్తులకుచాలా ఉపయోగపడుతుంది. తాజా అధ్యయనాల ప్రకారం జామపండు తినే వాళ్లలో బ్లడ్ ప్రెషర్, కొవ్వు పదార్థాలు చాలా కంట్రోల్ లో ఉన్నట్టు తేలింది. జామ ఆకులు 20–25 తీసుకుని నీటిలో ఉడకబెట్టాలి. ఉడకబెట్టిననీటినిచల్చార్చిఅందులోపటికవేసి కలుపు కోవాలి. ఆ నీటిని పుక్కలిస్తే పంటి నొప్పులు తగ్గిపోతాయి. బాగా మాగిన జామపండులోని 50 గ్రాముల గుజ్జు, పది గ్రాములు తేనెను కలిపి తీసుకుంటే శరీరంలో శక్తి పెరుగుతుంది. నూతనోత్సాహం వస్తుంది. జామపండులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు ఆరో గ్యంగా, ఒత్తుగా క్యాన్సర్లను అరికట్టడానికి జామపండు సహాయపడుతుంది. జామపండు స్త్రీల పెరగడానికి సహ యపడుతుంది. అలాగే జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.

# జనసేన సభ్యత్వమే మా లక్ష్యం : మై ఫోర్స్ మహేష్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజక వర్గంలో 30 వేల జనసేన పార్టీ సభ్యత్వం చేపట్టి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను తంబళ్లపల్లెకు రప్పించడమే తమ లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ తెలిపారు. ఆదివారం పాత జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జనసేన సభ్యత్వ నమోదు కార్యకర్తల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా మై ఫోర్స్ మహేష్, జనసేన నియోజకవర్గ నాయకుడు సద్దికూటి హరినాథ్ లను స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి తంబళ్లపల్లె పురవీధుల్లో జనసేన జిందాబాద్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి జనసేన



పార్టీ జెండాను ఆవిష్క రించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మై ఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా తంబళ్లపల్లెలో జనసేన ఆధ్వర్యంలో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టానని పవన్ కళ్యాణ్ ఆదే శాల మేరకు ప్రతి కార్యకర్త జనసేన క్రియాశీలక పార్టీ సభ్యత్వం చేపట్టాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ కి మారుపేరైన పవన్ కళ్యాణ్ ఆశయ సాధన తో తంబళ్లపల్లె నియోజకవర్గం లో అందరినీ కలుపుకొని జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాణం ఉన్నంతవరకు జనసేన పార్టీ అభివృద్ధి కోసం పోరాటం చేస్తానన్నారు. తంబళ్లపల్లెలో జనసేన కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన నా తమ్ముడు సద్దికూటి హరినాథ్ అందు బాటులో ఉంటాడని హామీ ఇచ్చారు. సద్దికూటి హరినాథ్ మాట్లాడుతూ జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన లక్ష్యంగా పనిచేయాలని నేడు డిప్యూటీ సీఎంగాఉన్న పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో ముఖ్య మంత్రిగా చూడటానికి ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో పనిచేయాలని కోరారు. సభ్యత్వ నమో దులో చొరవ చూపి రికార్డు స్థాయిలోసభ్యత్వనమోదు చేయించాల న్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో మహేష్ అన్న సహకారంతో జనసేన పార్టీబలోపేతానికితనవంతుపూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రాజారెడ్డి, ఎద్దుల నరసింహులు, ఆర్కె,రఘు, సురేష్, విజయ్ కుమార్ రెడ్డి, అరవింద్, రెడ్డప్ప, రెడ్డి ప్రసాద్, కార్తీక్, బిజెపి మండల అధ్యక్షుడు రమణ, మాజీ అధ్యక్షుడు రామస్వామి రెడ్డి,ఆరు మండలాల జనసేన మండల నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి సేవలు అమూల్యం

– వీడ్కోలు సమావేశంలో కొనియాడిన అధ్యాపకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పదవీ విరమణ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందము ఆయనకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శివపార్వతి దేవి ప్రిన్సిపాల్ ఐదు సంవత్సరాల పదవీ కాలంలో మదనపల్లి కళాశాలలో ప్రతి సంవత్సరము ఉత్తమ ఫలితాలు సాధించడమే కాక విద్యార్థుల క్రమ శిక్షణ,విద్యార్థుల పర్యవేక్షణ,అధ్యాపకుల నిరంతర శిక్షణతో 2022 నుండి 2026 వరకు ప్రతి సంవత్సరము కళాశాల నియోజకవర్గ టాపర్,జిల్లా టాపరుగా విద్యా ర్థులు ఫలితాలు సాధించారన్నారు.ప్రతి సంవత్సరము 80% ఫలితా పైన సాధించడం జరిగిందని తెలియ జేశారు.సీనియర్ అధ్యాపకులు సాయి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ ప్రతి విషయంలో ఎక్కువ చొరవ తీసుకొని విద్యార్థుల కోసం అధ్యాపకులు కోరే ప్రతి అంశాన్ని నెరవేర్చి విద్యార్థుల బోధనలో ఎంతో సహకారం అందించారని తెలిపారు.మదనపల్లి బాలికల జూనియర్ కళాశాలలో అద్భుతమైన అధ్యాపక బృందం ఉన్నదని అంకితభావం కలిగిన అధ్యాపక బృందం వలన ఫలితాల సాధనలో ఎక్కువ అభివృద్ధి సాధించడం జరిగిందని తెలిపారు.ప్రతి రోజు ప్రతి కార్యక్రమాన్ని ముఖ్యంగా యోగ క్రీడలు,ప్రత్యేక పరీక్షలు ప్రత్యేక కార్యక్రమాలు వంటివి నిర్వహించడం గొప్ప విషయంగా తెలిపారు. కళాశాలలో అటు సైన్స్ విభాగంలో సమిష్టి కృషి వల్ల ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు.ఎన్నో సెలవులు ఉన్నప్పటికీ సెలవులు ఉపయోగించుకోకుండా నిరంతరం కళాశాల అభివృద్ధి కోసం ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు వరకు విద్యార్థుల పర్యవేక్షణకు ప్రిన్సిపాల్ అంకితమయ్యారని తెలిపారు.సీనియర్ అధ్యాపకులు కామర్స్ లెక్చరర్ వెంకటరమణ,వృత్తి ధర్మంలో భాగంగా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తూ వచ్చారని సమిష్టి అధ్యాపక కృషి ద్వారా కళాశాలకు మంచి పేరు వచ్చిందని తెలిపారు.ఎన్ఎస్ఎస్ విభాగ ఆఫీసర్ రెడ్డెప్ప రెడ్డి అనేక కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ చేదోడు వాదోడుగా ఉన్నారని కళాశాల అభివృద్ధికిపాటు పడ్డారని తెలిపారు. ఇంగ్లీష్ లెక్చరర్ బాలరాజు ఇక్కడ అధ్యాపక వర్గాలలో భేదాలులేకుండాకళాశాలనునడపడంలో ప్రిన్సిపాల్ అద్భు తంగా పనిచేయించారన్నారు.మాథ్స్ లెక్చరర్ మాలతి ప్రిన్సిపాల్ సహకారంతో సైన్స్ విభాగంలో మంచి ఫలి తాలు సాధనకు ప్రిన్సిపాల్ అవకాశం కల్పించార న్నారు.కెమిస్ట్రీ లెక్చరర్ కళాశాలకు కొత్త ఇనుపకిటికి, కళాశాలలో అద్భుత తావరణం ఉందని ప్రిన్సిపాల్ అంది పనులు చక్కగా చేసి పెడతారని తెలిపారు.మరో లెక్చరర్ చంద్రకళ ఎంపీహెచ్ డబ్ల్యూ అభివృద్ధికి ప్రిన్సిపాల్ కృషి చేశారన్నారు.బయట కళాశాల నుంచి వచ్చిన మల్లిరెడ్డి ఫిజిక్స్ లెక్చరర్,కామర్స్ లెక్చరర్,సత్యనారాయణ ఇంగ్లీష్ లెక్చరర్ సుమంత్ చందర్ రిటైర్డ్ క్లర్క్ శంకరన్న సెరి



కల్చర్ లెక్చరర్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రిన్సిపాల్ ని ఘనంగా సన్మానించారు.ప్రిన్సిపాల్ ప్రతిస్పందనగా కళాశాలకు నిరంతరం సేవ చేసే మార్గం అధ్యాపకుల సమిష్టి కృషి ద్వారా సాధ్యమైందని ఉత్తమ ఫలితాలు ప్రతి ఏడు సాధించడం జరిగిందని కళాశాల యొక్క విద్యార్థుల సంఖ్య తగ్గకుండా నిరంతర పర్యవేక్షణ ద్వారా కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవడం వలన విద్యార్థుల క్రమశిక్షణ వలన విద్యార్థులు సాధించిన ప్రగతి ఫలితాల ద్వారా చక్కగా అందరూ కృషి చేశారని 30 సంవత్సరాల పదవీకాలంలో ఎన్నో విజయాలు సాధిం చడం విద్యార్థుల ప్రగతికి కృషి చేయడం ఎంతోమంది అధ్యాపకుల మెప్పుకు లోనుకావడం ఆనందదాయకంగా ఉందని ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి తెలియజేశారు.



## పటాకుల(క్రాకర్స్) షాపులు గోడౌన్లు తనిఖీ

మైదుకూరు మేజర్ న్యూస్:మైదుకూరు పట్టణం లోని పటాకుల (క్రాకర్స్) షాపులు మరియు గోడౌన్లలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, లైసెన్సులు మరియు గ్రీన్ క్రాకర్ల నిబంధనలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపు యజమాని సరైన లైసెన్స్ కలిగి ఉన్నారా మరియు అనుమతించిన పరిమాణంలోనే నిల్వ ఉంచారా అని పరిశీలించారు. అనుమతి లేని నిల్వలు, 18 ఏళ్ల లోపు పిల్లల పని మరియు నిబంధనలకు విరుద్ధంగా గ్రీన్ క్రాకర్స్ కాకుండా ఇతర బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. ఈ తనిఖీ లో మైదుకూరు ఎమ్మార్వో రాజ నరేంద్ర సింహ, మైదుకూరు ఫైర్ స్టేషన్ సిబ్బంది, మైదుకూరు సబ్ ఇన్స్పెక్టర్ కె.వెంకటరమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీ



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద వేకువ జామున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ( విశాఖపట్నం, విజయవాడ నుండి వచ్చే) గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు రవాణాను అరికట్టడానికి తనిఖీలు నిర్వహించారు. ఏమైనా గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో మాదిగ అమరవీరుల పోరాటం స్ఫూర్తిదాయకం

**- ఎంఆర్పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర మాదిగ**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం ఆదివారం మదనపల్లి పట్టఎంఆర్పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్రణం,కుమారపుర నందు ఎంఎస్పి టౌన్ అధ్యక్షులు రాజా మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర (రవి) మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా రవీంద్ర మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసి అమరులైన మన మాదిగ అమరవీరులను స్మరిస్తూ నివాళులర్పించాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డపైన ఉందని తెలియజేశారు.అనంతరం మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గండికోట వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మాదిగ అమరవీరుల త్యాగాలను వృధా కాకుండా అమరుల స్ఫూర్తితో ఎన్నో ఉద్యమాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం,మాదిగ మాదిగ ఉప కులాల వారు బాగా చదువుకొని సాధించుకున్న వర్గీకరణ ఫలాలు పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ పీలేరు నియోజకవర్గం ఇంచార్జీ గండికోట వెంకటేష్ మాదిగ,ఎంఎస్పీ రూరల్ మండల అధ్యక్షులు శ్రీరాములు,ఎంఎస్పీ టౌన్ సీనియర్ నాయకులు బద్రేవు రమణ,ఎంఆర్పిస్ నాయకులు నాగ,నరసింహులు, శేఖర, మనోజ్,సందీప్,రెడ్డి,రాంబాబు,సత్తి,అశోక్,చందు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఓసిపత్రం పేరుతో అధికారులు నిలువు దోపిడీ..!

**- ఎన్ఓసి పేరుతో 40,000 వసూలు చేస్తున్న రెవిన్యూ, విద్యుత్ అధికారులు ..**
**- ఎన్ఓసితో సంబంధం లేకుండా కరెంట్ మీటర్లు మంజూరు చేయాలి..**
**- సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ ..**




**బద్వేల్ మేజర్ న్యూస్ :** ఎన్ ఓ సి పత్రం పేరోతో కరెంట్ మీటర్లు ఇచ్చేందుకు ప్రజల వద్ద 30,వేల నుండి 40,వేల వరకు రెవిన్యూ అధికారులు, విద్యుత్ అధికారులు వసూలు చెయ్యడం దుర్మార్గమని ఎన్ ఓ సి లేకుండా విద్యుత్ మీటర్లు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా బద్వేల్ పట్టణంలో గతంలో పనిచేసిన ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆదాయమే మార్గంగా ఎంచుకొని బద్వేల్ పట్టణంలో నిరభ్యంతర పత్రం పేరుతో నిలువు దోపిడీ చేశారని దానిని ఆయన బదిలీ అయినా గాని ఇప్పటికీ కొనసాగించడం దుర్మార్గమని ఆయన అన్నారు పట్టణంలో ప్రతి ఒక్కరికి విద్యుత్ మీటర్లు ఇవ్వడం వలన దొంగ కరెంటు వాడకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని వారన్నారు ఇప్పటికే పట్టణంలో అనేక కాలనీలలో విద్యుత్ మీటర్లు లేకపోవడం వలన ప్రభుత్వ ఆదాయానికి గండిపడు తుందని ఇల్లు నిర్మించుకున్న పేద ప్రజలు 10 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న విద్యుత్ మీటర్లు ఇవ్వకపోవడం పేద ప్రజలను అంధకారంలోకి ఎట్టివేస్తున్నారని అన్నారు .కిందిస్థాయి రెవిన్యూ వీఆర్వోలు విద్యుత్తు లైన్మెన్లు 30 వేల నుండి 40 వేల వరకు వసూలు చేసి పై స్థాయి అధికారులతో మాట్లాడి ఎన్ఓసి ఇప్పించి విద్యుత్ మీటర్లు తెస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని వారన్నారు కొంతమంది విద్యుత్ అధికారులు ఎటువంటి లేకుండా 25వేల రూపాయల వంతు వసూలు చేసి విద్యుత్ మీటర్లు ఇచ్చారని వారన్నారు విద్యుత్తు లైన్మెన్లు డబ్బులు ఇచ్చిన వారికే విద్యుత్ మీటర్లు ఇస్తున్నారని డబ్బు ఇవ్వని వారికి విద్యుత్ మీటరు ఇవ్వలేదని ఇందుకు నిదర్శనం భగత్ సింగ్ నగర్ అని వారన్నారు భగత్ సింగ్ నగర్ లో 25 మందికి పైగా ఆన్లైన్లో అప్లై చేసి రిసిప్ట్ విద్యుత్ కార్యాలయంలో ఇచ్చిన ఇంతవరకు విద్యుత్ మీటర్లు ఇవ్వకపోవడం దేనికి నిదర్శనమని వారన్నారు డబ్బులు ఇచ్చిన వారికి విద్యుత్ మీటర్లు ఇచ్చి డబ్బులు ఇవ్వని వారికి విద్యుత్ మీటర్లు ఇవ్వకుండా ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే బద్వేల్ పట్టణంలో ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న ప్రతి ఒక్కరికి ఎన్వోసీ లేకుండా విద్యుత్ మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు పట్టణంలో మార్థోమనగర్, గౌరీ శంకర్ నగర్,ఇన్సాబ్ నగర్, జంగాల కాలనీ, రిక్షా కాలనీ, సుందరయ్య కాలనీ కరెంటు అప్ అండ్ డౌన్ రావడం వల్ల ఫ్రిడ్జ్ లు టీవీ లు కాలిపోతున్నాయని వారన్నారు కాలనీ ప్రజల దగ్గర విద్యుత్ ఛార్జీలు కట్టించుకుంటూ సరైన వోల్టేజ్ తో కూడిన ట్రాన్స్ఫారం లేకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు కొన్ని కాలనీలలో ఇళ్ల మీద లైన్లు పోతున్నాయని వాటిని తక్షణమే తొలగించి రోడ్ల మార్గంలో లైన్లు వేయాలని వారు కోరారు తక్షణమే అధికారులు నిరభ్యంతర పత్రం పేరుతో ప్రజలపై భారాలు మోపకుండా అర్హులైన వారికి ప్రతి ఒక్కరి ఇంటికి కరెంటు మీటర్ ఇచ్చి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని వారు కోరారు ఈ సమావేశంలో సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య బి అనిల్ కుమార్ ఏరియా కార్యవర్గ సభ్యులు కే బాబు, రామరాజు, విజయరావు, చంద్రపాల్, నారాయణ, పట్టణ నాయకులు గుర్రప్ప, సలీం, రవికుమార్ పాల్గొన్నారు.

## బతికి ఉన్న మహిళ చనిపోయిన మహిళ పేరుతో చలామణి



కమలాపురం మేజర్ న్యూస్ : బతికి ఉన్న మహిళ చనిపోయిన మహిళ పేరుతో చలామణి అవుతూ ప్రభుత్వాన్ని మోసగిస్తూ భర్త పెన్షన్ తీసుకుంటుందని పెద్ద చెప్పలి గ్రామానికి చెందిన చెన్న సుబ్బరాజు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్ద చెప్పలికి చెందిన తన చిన్నాన్న కొడుకు తమ్ముడైన సుబ్బరాజు కోర్టును ఫోర్జరీ సంతకంతో మోసం చేసి తమపై ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి బెదిరిస్తున్నాడని చెన్న సుబ్బరాజు తెలిపారు. మా చిన్నాన్న గోపాలం నారాయణ రాజు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించి, 1997వ సంవత్సరము మృతి చెందడం జరిగినదనారు . అయితే గోపాలం నారాయణ రాజుకు ఇద్దరు భార్యలు, గోపాలం చెన్నమ్మను వివావహం చేసుకొనియున్నారు. అయితే వీరికి ఇరువురికి సంతానం లేని కారణంగా గోపాలం చెన్న క్రిష్ణమ్మను రెండవ వివాహం చేసుకొనియున్నారు.గోపాలం నారాయణ రాజు 1997వ సంవత్సరములో మరణించిన తరువాత గోపాలం చెన్నమ్మకు ఆయన పెన్షన్ ఇస్తూ వచ్చారు అప్పటినుంచి ఆమెను మభ్యపెట్టి, బయపెట్టి ఆమెను బయటకు రాకుండా రెండవ భార్య అయినటువంటి చెన్నక్రిష్ణమ్మ, గోపాలం చెన్నమ్మగా తన పేరు మార్చుకొని అధికారులను మోసం చేసి తనే నారాయణ రాజు భార్య అని చెప్పుకుంటూ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ మంజూరు చేయించుకొని పెన్షన్ కొరకు సబ్ ట్రేజరీ కమలాపురం వారిని ఆశ్రయించడం జరిగినదనారు. తద్వారా తనే గోపాలం నారాయణ రాజు, భార్య చెన్నమ్మగా చెలామని అయ్యి ఆ విధంగ పెన్షన్ ఐ.డి.నెం. 80372170 ద్వారా గత 25 సంవత్సరముల నుండి ప్రభుత్వం వారిని మోసం చేస్తూ పెన్షన్ తీసుకోవడం జరుగుతుందనారు. గోపాలం చెన్నక్రిష్ణమ్మ ఓటర్ ఐ డి.నెం.జి.జె. 1319508 గా ఉందని,2005 మరియు 2009 మరియు 2024వ సంవత్సరము వరకు గోపాలం చెన్నక్రిష్ణమ్మ గానే ఉన్నదని అయితే 2024వ సంవత్సరం లో తెలిపిన ఓటర్ ఐ.డి.లో గోపాలం చెన్నమ్మగా పేరు మార్చుకుందన్నారు. నిజానికి మా చిన్నమ్మ గోపాలం చెన్నమ్మ 26-05-2021వ తేదిన మరణించడం జరిగినదని . అందుకు సంబంధించిన డెత్ సర్టిఫికేట్ మా వద్ద ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా మా చిన్నమ్మ చెన్నమ్మ వేలిముద్ర వేస్తుందని అయితే భూమి సమస్యపై కోర్టులో గోపాలం చెన్నమ్మగా సంతకం చేసి కోర్టును మోసగించి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చిన ఆమె కుమారుడు సుబ్బరాజుపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా తమ చిన్నమ్మ అయినా చెన్నమ్మ చనిపోయినప్పటికీ చెన్న కృష్ణమ్మ పేరు మార్చి చెన్నమ్మగా ఇప్పటికీ పెన్షన్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. ఏలు గుర్తుచేసే తమ చిన్నమ్మ అయినా చెన్నమ్మ కోర్టులోకి వచ్చి ఎలా సంతకం చేసిందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఆధార్ మార్చడానికి ఎన్నో ఇబ్బందులు ఉంటాయని అయినా కానీ చనిపోయిన తల్లి పేరు మార్చి బ్రతికున్న చెన్న కృష్ణమ్మ చెన్నమ్మగా ఎలా మార్చారో అర్థం కావడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా పెద్దకుడాలలో శ్రీ గంగమ్మ తల్లి రథోత్సవం



లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో ఆదివారం శ్రీ గంగమ్మ తల్లి జాతర మరియు రథోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారిని పూలతో సుందరంగా అలంకరించి, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక హారతులు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని, అమ్మవారి ఆశీస్సులు పొందారు. మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు ప్రసాదం, అన్నదానం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.సాయంత్రం మూడు గంటల నుంచి గంగమ్మ తల్లి రథోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. సంప్రదాయ బద్ధంగా అలంకరించిన రథంపై అమ్మవారిని ప్రతిష్టించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. డప్పులు, తాషాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులు జైజయధ్వానాలతో రథాన్ని లాగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు బోనాలు, పూలతోరణాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ధర్మకర్త పెద్దమల్లు జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రథోత్సవంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివచ్చి జాతరను విజయవంతం చేశారు.భక్తుల ఉత్సాహం, గ్రామస్థుల సహకారంతో గంగమ్మ తల్లి రథోత్సవం అత్యంత ఘనంగా, ప్రశాంతంగా ముగిసింది.

## పులివెందుల డివిజన్ గణిత ప్రతిభ పరీక్షలో అగడూరు విద్యార్థి ప్రతిభ



తొండూరు మేజర్ న్యూస్ : ఆదివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పులివెందుల లో నిర్వహించిన చాపాటి గంగిరెడ్డి మెమోరియల్(జ+=) పులివెందుల డివిజన్ గణిత ప్రతిభా పరీక్ష లో తొండూరు మండలం అగడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కె.బద్రీనాథ్ రెడ్డి 10 వ తరగతి గణిత విభాగంలో మంచి ప్రతిభను ప్రదర్శించి కన్సోలేషన్ బహుమతిగా రూ.500/- లు పొందడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.బాబురెడ్డి గారు, గణిత ఉపాధ్యాయులు జి.రాజా గారు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## మీడియా కవరేజ్ కొరకు కూటమి నాయకుల అవస్థలు..

### - మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కొత్తగా ఒక పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం దారుణమని మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో ఇస్తున్న దాదాపు 8 లక్షల పైగా పెన్షన్లను తొలగించారని, ఏ హంగు ఆర్భాటం లేకుండా తెల్లవారుజామునే వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ ఇచ్చేవారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేయకపోగా,అధికార పార్టీ నాయకులు మీడియా కవరేజ్ కోసం వారి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరుగుతుంది. ఎలక్షన్లకు ముందు సూపర్ సిక్స్ లో 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ. ఎస్టీ. బీసీ లకు పెన్షన్లు మంజూరు చేస్తానని చంద్రబాబు చెప్పడం జరిగిందని, ప్రస్తుతానికి అది బోగస్ వాగ్దానంగానే నిలిచిపోయింది అన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వారు లక్షల్లో అప్లై చేసి ఉన్నారని కానీ ఏ ఒక్కరి కూడా కొత్తగా పింఛన్ మంజూరు చేయలేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘనంగా నివాళులు

### - ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరవీరులకు అంకితం

### - అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం..



పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్. పీలేరు మేజర్ న్యూస్ : మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేల రాలిన మాదిగ అమరవీరులకు మార్చి ఒకటో తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటున్నారు అందులో భాగంగానే ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణంలో మార్కెట్ యార్డ్ నుండి క్రాస్ రోడ్ వరకు అమరవీరుల చిత్రపటాల తో ర్యాలీ నిర్వహించి పూలమాలలు వేసి మైనపు వత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూత్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదు పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదు.జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది. అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు . నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని ప్రమాణం చేశాం.. నేడు ఆ ప్రమాణం సాక్షిగా మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎస్సీ వర్గీకరణ సాధించి అమరుల ఆశయాలను నెరవేర్చాం .ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ మాదిగ అమరులను మది నిండా తలచుకొని ఘనమైన నివాళులు అర్పించాంవారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదాం . అంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, బండ్ల వంక పాలెం వెంకట రమణ, ఎంఎస్పి పీలేరు మండలం అధ్యక్షులు ఇంగ్లే బాలసుబ్రమణ్యం, ఎంఆర్ పి ఎస్ కలకడ మండల అధ్యక్షులు వంగిమల్ల హరినాథ, కె.వి పల్లి మండల అధ్యక్షులు సంధి పోగుల రాము, కలికిరి మండలం ఇన్చార్జి మంద అంజి, మహిళా నాయకురాలు అరిగల పద్మ, గంగరాజు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మచ్చ వెంకటేష్, ఎంఆర్ పిఎస్ యువ నాయకులు నరసింహా, రాము, లక్ష్మణ్ హరీష్, పవన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆర్టీసీ శిక్షణా తరగతులు

### - హాజరైన ఎన్ఎంయు నాయకులు,ఆర్టీసీ సిబ్బంది

### - సలహాలు, సూచనలు అందించిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు శివారెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,ఎన్జీవో హోం నందు ఆర్టీసీ సిబ్బందికి రెండోరోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు దిగ్విజయంగా ముగిశాయి.ఈ శిక్షణకు చిత్తూరు,తిరుపతి మరియు అన్నమయ్య జిల్లాల నుండి నాయకులు హాజరై వక్తల ప్రసంగాలు విన్నారు.అసోసియేషన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ సంస్థ స్థితిగతులు మరియు ఉద్యోగుల సంక్షేమం గురించి క్లుప్తంగా వివరించారు.ఉద్యోగులకు నిత్యం అందుబాటులో ఉండి చేయవలసిన సంక్షేమ సర్వీసుల గురించి మరియు లీడర్షిప్ క్వాలిటీస్ గురించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవి రమణారెడ్డి ప్రత్యేకంగా ప్రసంగించారు.మదనపల్లి పట్టణంలోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు శివారెడ్డి హాజరై ఉద్యోగులు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి విపులీకరించారు.ఉద్యోగులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందించారు.పర్సన్ డిపార్ట్మెంట్ గురించి రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్ మాట్లాడారు.చివరగా జోనల్ అధ్యక్షులు వినోద్ బాబు మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది శ్రేయస్సు కోసం ఎన్ఎంయు అంకితభావంతో పనిచేస్తుందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు విధులలో సిబ్బందికి ఎంతో దోహదపడతాయన్నారు.ఆర్టీసీ సిబ్బంది ఒత్తిడి,చెడు వ్యసనాలకులోను కాకుండా వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఆర్టీసీ కార్మికుల పక్షాన ఎన్ఎంయు అలుపెరగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేసిన మూడు జిల్లాల నాయకులు,ఎన్ఎంయు నాయకులు,ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాబు చెంచులయ్య,మహేశ్వరీ,రత్నం , అన్ని జిల్లాల రీజినల్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శిల్పారామం కడపలో సాంస్కృతిక కళావేదికపై ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు



కడప రిమ్స్ మేజర్ న్యూస్ జరిగాయి. పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన సరేశ్వర్ డాన్స్ అకాడమీ బృందం పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను అలరించి “అదరహో” అనిపించింది. ప్రదర్శనలో భాగంగా “రానురాను ముంబై రాను”, “వైరల్ వయ్యారి”, “కుర్చీ మడత పెట్టి” వంటి ప్రసిద్ధ గీతాలకు యువ కళాకారులు ఉత్సాహభరితంగా నృత్యాలు చేశారు. జానపద నృత్యాల్లో గ్రామీణ సాంప్రదాయాల ప్రతిబింబం కనిపించగా, శాస్త్రీయ నృత్యాల్లో సాంస్కృతిక వైభవం ప్రతిఫలించింది. సినీ నృత్యాలు ప్రేక్షకులను ఉత్సాహంతో కట్టిపడేశాయి. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి యస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రేక్షకులు కళాకారులను అభినందించారు.

## జూదరుల అరెస్ట్

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల మండల పరిధిలోని రాయలపురం సమీపంలో జూదం ఆడి వస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ట్రాఫిక్ సిఐ హాజీ వలి తెలిపారు. సత్య సాయి జిల్లా తలుపుల మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు అనంతపురం జిల్లా తాడిపత్రి కి వెళ్లి జూదం ఆడి వస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారి దగ్గర నుంచి 30000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు వాహనాలు తనిఖీల్లో భాగంగా జూదరులు అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు

## 13 మంది జూదరులు అరెస్ట్ - నగదు స్వాధీనం

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి గుడి వెనుక ప్రాంతాలలో ఆదివారం సాయంత్రం జూదమడుతున్నట్లు సమాచార రావడంతో జూదమాడుతున్న స్థావరాలపై డీఎస్పీ మురళి నాయక్ అర్బన్ సీఐ సీతారాం రెడ్డి దాడులు చేసి13 మందిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి 75 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పులివెందుల అర్బన్ సిఐ సీతారామిరెడ్డి తెలిపారు. ఇంకా మరికొన్నిచోట్ల జూదమాడుతున్నట్లు సమాచార రావడంతో రైడింగ్ చేయడం జరిగిందన్నారు. రైడింగ్ లో ఎటువంటి నగదు కానీ మనుషులు కానీ దొరకలేదన్నారు

# రెవెన్యూ హెచ్చరిక ఫ్లెక్సీ మాయం

### - అధికారులు పెట్టే హెచ్చరిక ఫ్లెక్సీలకు విలువ లేదా...?

### - హెచ్చరిక ఫ్లెక్సీ పెట్టిన రెండు రోజులకే తీసింది ఎవరు..?



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం వేమలూరు గ్రామం లోని రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 334 లో ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది మండల రెవెన్యూ అధికారులు ఫిబ్రవరి 26వ తేదీన సాయంత్రం ప్రభుత్వ స్థలం అని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు కానీ రెండు రోజులు గడవక ముందే అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ మాయమైంది ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ మాయమవడంతో గ్రామంలోని ప్రజల్లో రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ లకు విలువ లేదా అనేది ప్రజల్లో చర్చనీయాంశం గా మారింది అయితే ఆ ఫ్లెక్సీ ఎవరు తీశారు ఎందుకు తీసారు అనేది తెలియాల్సి ఉంది ఈ విషయమై అట్లూరు మండల తహసీల్దారు సుబ్బ లక్ష్మమ్మ ను నేటి దినపత్రిక సూర్య వివరణ కోరగా హెచ్చరిక ఫ్లెక్సీ మాయమైన విషయం తనకు తెలియదని విచారించి తిరిగి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు



# మరసం ఆధ్వర్యంలో విధాత చిత్ర బృందానికి అభినందన సభ

### – సినిమా ఘనవిజయం సాధించాలని ఆకాంక్ష



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె రచయితల సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి మరసం కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధరాచారి ఆధ్వర్యంలో విధాత చిత్రం అభినందన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి విధాత కథానాయకుడు,నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,ప్రతి నాయకుడు శ్రీనివాసులు నాయుడు,రచయిత అప్పలపట్ల సురేష్,సహాయ నటులు నాగభూషణం,వి.యం నాగరాజు,మరసం కోశాధికారి రాంమ్మోహన్,శరత్ బాబు, విద్యాసాగర్,స్వర్ణకారుల సంఘం అధ్యక, ఉపాధ్యక్షులు జయ, చిన్న,విశ్వా,అదితోపాటు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులందరినీ శాలువా,జ్ఞాపికలతో సన్మానించారు. మదనపల్లి నుంచి వెండితెరపై విడుదలకు సిద్ధమైన విధాత చిత్రం ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొని ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.మరింత మందికి ఈ సినిమా స్ఫూర్తిగా నిలవాలని,మదనపల్లి నటులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకు వస్తుందన్నారు.అనంతరం కథా నాయకుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ తాను కథానాయకుడిగా నిర్మాతగా తీసిన విధాత చిత్రాన్ని ఆదరించి విజయవంతం కావ డానికి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విధాత సినిమా అద్భుత విజయం సాధించాలని కోరుతూ బి.కొత్తకోటలో ఏబిసి అభిమానులు నిర్మాత అప్పినపల్లి భాస్కరాచారికి ఘనంగా సన్మానించారు.

మదనపల్లె పట్టణానికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కథానాయ కుడిగా, ఏబిసి ప్రొడక్షన్స్ నిర్మాణంలో తానే స్వయంగా నిర్మించిన విధాత సినిమా మార్చి 5వ తేదీ రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు సిద్ధమైందని ఈ నేపథ్యంలో హీరో,ప్రొడ్యూసరైన అప్పినపల్లి భాస్కరాచారిని ఏబిసి అభిమానులు బి.కొత్తకోట సి.ఆర్ చిన్నిక్రిష్ణ,నాయకులు ముజీర్,చాంద్ బాషా,బావాజాన్ బ్రిక్స్,డి.ప్రసాద్,లక్ష్మీ నారాయణ, రామాంజులు,కె.బి లలిత్ కుమారాచారిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఆర్ చిన్నికృష్ణ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన భాస్కరాచారి సినిమాను నిర్మించడం సామాన్యమైన విషయం కాదన్నారు.తెలుగు సినీ చరిత్రలో మదనపల్లి పేరు ప్రతిష్టలను ఈ సినిమా పెంచుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని వారు పిలుపునిచ్చారు.